


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం....

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 64 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం | 13 | నవంబర్ | 2024 | పేజీలు : 12 | వెల : 2/-

## జార్ఖండ్‌ల్లో గిరిజనులు గురి ఎవరు..?



**జార్ఖండ్ :** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ ప్రచారం నవంబర్ 11వ తేదీతో ముగిసింది. ఇక తొలి దశ పోలింగ్ నవంబర్ 13న మొత్తం 43 నియోజకవర్గాలకు జరుగుతుంది.ఇందులో 6 సీట్లు ఎస్సీ రిజర్వ్ కాగా 20 సీట్లు ఎస్టీ,17 సీట్లు జనరల్ ఉన్నాయి. తొలిదశలో మొత్తం 683 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో ప్రముఖులతో పాటు మంత్రులు కూడా ఉన్నారు. తొలిదశలో మొత్తం 43 స్థానాలకు పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఈసీ అన్ని ఏర్పాట్లు చేసింది. మొత్తం మిగతా 2లో..



మహారాష్ట్ర ఎన్నికల్లో

## బీజేపీ, కాంగ్రెస్ పోటాపోటీ

### ఆ 75 స్థానాలే టార్గెట్

**ముంబై :** మహారాష్ట్రలో పార్టీల మధ్య పోరు నువ్వానేనా అన్నట్లుగా సాగుతోంది. రాష్ట్రంలో ఎన్నికల పర్వం తుదిఘట్టానికి చేరింది. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు ఈ నెల నవంబర్ 20న ఎన్నికలు జరగనున్నాయి. ముఖ్యంగా రాష్ట్రంలోని మిగతా 2లో..



టీడీపీలో ఆ నలుగురికి

# అన్యాయం జరిగిందా ?

*ఏపీలో నామినేటెడ్ పదవులు రెండో విడత భర్తీ కూడా పూర్తయింది. 59 మందికి వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవులు దక్కాయి. పార్టీ కోసం దెబ్బలు తిని, కష్టాలు పడిన వారికి రెండో విడతలో మంచి స్థానమే ఇచ్చారు చంద్రబాబు, లోకేష్. మొదటి విడతలో చోటు దక్కని పట్టాభి, జి.వి.రెడ్డి లాంటి వారికి సైతం రెండో లిస్టులో స్థానం ఇచ్చారు.*

### రెండో జాబితా నామినేటెడ్ పదవుల్లో దక్కని చోటు

### అయోమయంలో జవహర్, వంగవీటి రాధా, వర్ల రామయ్య, పిఠాపురం వర్మ

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** మొదటి విడత 21, రెండో విడత 59 కలిపి 80 మందికి కీలక పదవులు దక్కాయి. అయితే ఈ రెండు లిస్టుల్లోనూ స్థానం దక్కని నలుగురు కీలక వ్యక్తులు ఉన్నారు.

**కే .ఎస్ జవహర్, మాజీ మంత్రి :** టీచర్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చి 2019 కు ముందు చంద్రబాబు క్యాబినెట్లో ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేశారు కె.ఎస్.జవహర్. 2019 ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిన తర్వాత టిడిపి నుంచి మీడియా ముందుకు వచ్చి మాట్లాడే ధైర్యం చేసిన కొద్ది మందిలో జవహర్ ఒకరు. అధికారంలో ఉన్నప్పుడు టిడిపిలోకి వచ్చి అనుభవించిన కొందరు ముఖ్య నేతలు పార్టీ అయినప్పుడు మొఖం చేసినప్పుడు కూడా జవహర్, నిమ్మల రామానాయుడు, వర్ల మిగతా 2లో..



ఎన్డీయే కూటమికి

## పవన్ మద్దతు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**


కేంద్రంలోని ఎన్డీయే కూటమిలో కీలకమైన మిత్రుడిగా ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి బీజేపీ నుంచి ఒక విన్నపం వచ్చింది. తమకు ప్రాణ ప్రతిష్టగా మారిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున ప్రచారం చేయమని బీజేపీ పెద్దలే నేరుగా పవన్ ని కోరారు. ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా పవన్ ని ఢిల్లీ పిలిపించుకుని ఈ విషయం మీద డిస్కషన్ చేశారు. పవన్ ఎన్నికల ప్రచారం చేయాలని కూడా ఆయన కోరారు. పవన్ అందుకు అంగీకరించారు. ఆయనకు వీలైన తేదీలు చెబితే ప్రచారం షెడ్యూల్ ని ఖరారు చేస్తామని మిగతా 2లో..

## ఆదిత్యలో బ్లడ్ డొనేషన్ క్యాంప్!




3

## దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ



### దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకుంటుంది జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** జిల్లాలో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డిడిఆర్సి మిగతా 2లో..



## తుమ్మల రామస్వామికి పదవిపై జనసేన హర్షం



3

ఎమ్మెల్యే అంటే...

## జగన్‌కు షర్మిల క్లాస్!




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. అత్యంత కీలకమైన బడ్జెట్ సమావేశాలు ఇవి! అయితే.. ఈ సమావేశాలకు హాజరుకావడం లేదని.. ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడమే దీనికి కారణం అని వైసీపీ అధికారికంగా ప్రకటించింది. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమయంలో మిగతా 2లో..

మహారాష్ట్ర ఎన్నికలకు

## తెలంగాణ డబ్బు

### ఈసీకి కేటీఆర్ కీలక విజ్ఞప్తి

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో మహారాష్ట్రలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ విధంగా స్పందిస్తారా లేదా అనేది చూడాలి. మహారాష్ట్రలో ఎన్నికల నేపథ్యంలో మిగతా 2లో..



మైనారిటీలు

## ఓటు బ్యాంకు కాదు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రధాని మోదీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఒకటి మోదీ పరివార్.. రెండోది గాంధీ పరివార్ మాత్రమే ఉన్నాయని రేవంత్ అన్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు మోదీ పరివార్ చూస్తుంటే..దేశ సమైక్యత కోసం గాంధీ పరివార్ కృషి చేస్తోందని రేవంత్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీకి ముస్లింలు ఓటు బ్యాంకు కాదని, వారు తమ సోదరుల వంటి వారని, కుటుంబ సభ్యుల వంటి వారని రేవంత్ అన్నారు. హిందూ, ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లు అని, వారు అండగా ఉంటే విద్య, వైద్యం, ఉపాధిలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో మైనారిటీలు కీలక పాత్ర మిగతా 2లో..



కూటమి ప్రభుత్వంలో ఏపీకీ

## పెట్టుబడుల వెల్లువ

### 65 వేల కోట్ల పెట్టుబడులకు రిలయన్స్ సంతకం..!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు ఒక్కొక్కటిగా ఫలిస్తున్నాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఏకంగా 65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు దేశంలోనే అతిపెద్ద సంస్థ రిలయన్స్ గ్రూప్ ముందుకొచ్చింది. ఈ మేరకు ఇవాళ సీఎం చంద్రబాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు కూడా చేశారు. దీంతో త్వరలోనే ఈ పెట్టుబడులు అమల్లోకి రానున్నాయి. ఏపీలో 65 వేల కోట్ల పెట్టుబడితో 500 అత్యాధునిక బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ ఎనర్జీ ముందుకొచ్చింది. ఈ మేరకు పరిశ్రమల శాఖతో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఒప్పందం చేసుకుంది. దీంతో ఏపీలో 2.5 లక్షల మందికి ఉపాధి లభించనుంది. 8 జిల్లాల్లో 500 బయోగ్యాస్ ప్లాంట్లు మిగతా 2లో..

# ఎడిటర్ వాయిస్

## కులాల నామినేషన్

ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఐదు నెలలవుతుండగా రెండవ విడతగా భారీగా నామినేటెడ్ పదవుల పంపిణీని చేపట్టింది. ఇద్దరు ప్రభుత్వ సలహాదారులు సహా మొత్తం 59 పోస్టులకు శనివారం నియామకాలు జరిపింది. ఇప్పటికే తొలి విడతలో 20 మందికి వివిధ పోస్టులు కట్టబెట్టింది. ప్రభుత్వంలోకొచ్చిన పాలక పార్టీ తొలుత చేసేది నామినేటెడ్ పదవుల భర్తీయే. సహజంగానే అధికార పార్టీలో ఆశావహులు భారీగా ఉంటారు. టిడిపి-జనసేన-బిజెపి.. మూడు పార్టీల కూటమి సర్కారు కనుక, పదవుల పంపిణీకి ఒక ఫార్ములా అనుకున్నందున, మూడు పార్టీల నుంచీ పదవులను ఆశించే వారి సంఖ్య భారీగానే ఉంటుంది. సమర్థత, త్యాగాలు, కూటమి అధికారంలోకొచ్చేందుకు చేసిన కృషిని పరిగనణనలోకి తీసుకొని విస్తృత కసరత్తు అనంతరం పదవులకు ఎంపిక చేశామన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. పదవులు పొందిన వారి జాబితాలను ఆసాంతం పరిశీలిస్తే సి.ఎం. వల్లించిన అంశాలేవీ ఎంపికకు పరిశీలనలోకి తీసుకున్నట్లు అనిపించదు. కేవలం కులాలు, ఉప కులాలను మాత్రమే బేరీజు వేసినట్లు అర్థమవుతుంది. నామినేటెడ్ పదవుల జాతరకు గతంలో వైసిపి అనుసరించిన విధానాన్నే టిడిపి అనుసరించిందని స్పష్టమవుతోంది. కూటమి ప్రభుత్వం రెండవ తడవ ప్రకటించిన నామినేటెడ్ పదవుల చిట్టాలో ప్రముఖంగా ప్రస్తావించిన పేరు ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావుది. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించే అంశంపై ప్రభుత్వానికి సలహాదారుగా ఆయన్ని నియమించారు. కేబినెట్ మంత్రి హోదా కల్పించారు. ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పే వ్యక్తి విద్యార్థులకు నైతిక విలువలు బోధించడమేంటో అర్థం కాదు. ఇలాంటి పదవులకు విద్యావేత్తలనో, రాష్ట్రపతి నుంచి అవార్డులు పొందిన ఉత్తమ ఉపాధ్యాయులనో, విద్యారంగంలోని నిపుణులనో నియమించడం కద్దు. విద్యార్థులకు కావాల్సింది శాస్త్రీయ దృక్పథం తప్ప పుక్కిటి పురాణాలు కాదు. చాగంటి బోధించేది సనాతన ధర్మమేమో? కేంద్ర ప్రభుత్వం దేశంపై రుద్దిన జాతీయ విద్యా విధానం యావత్తూ కార్పొరేటీకరణ-కాషాయీకరణల మయం. ఆ విధానాన్ని గతంలో వైసిపి, నేడు టిడిపి కూటమి ప్రభుత్వం మక్కికి మక్కి అమలు చేస్తున్నాయి. విద్యార్థుల మెదళ్లను విద్వేషాలతో మోడీ ప్రభుత్వం, ఆర్‌ఎస్‌ఎస్ పరివారం నింపుతుండగా, అందుకు కొనసాగింపు అన్నట్లు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చాగంటిని సలహాదారుగా వేసినట్లు భావించాలి. ఆయన నియామకం వెనుక బిజెపి ఒత్తిడి ఉండే ఉంటుంది. గతంలో టిడిపి హయాంలో ఖర్చు లేని ప్రకృతి వ్యవసాయం అంటూ సుభాష్ పాలేకర్‌ను ప్రభుత్వ సలహాదారుగా వేశారు. ఆయన యూనివర్శిటీలు దండగ, సైన్స్, శాస్త్రవేత్తలు, పరిశోధనలు శుద్ధ దండగన్నారు. ఆవు విసర్జితాలతో సేద్యం చేయమన్నారు. చాగంటి వారిదీ అదే బడి. ఎవరు ప్రభుత్వంలో ఉన్నా నామినేట్ పోస్టులు అధికార పార్టీ నేతలు, కార్యకర్తలకు పునరావాస కేంద్రాలని పూర్వ అనుభవాలు గుర్తు చేస్తాయి. ఎంఎల్‌ఎ, ఎంపి టిక్కెట్లు రాని వారిని బుజ్జగించేందుకు నామినేటెడ్ పదవులను వాడుకుంటున్నారు. చంద్రబాబు చెప్పిందదే. సరైన వ్యక్తికి సరైన చోట టిక్కెట్ అనే విధానాన్ని ఎన్నికల్లో పాటించాం, అక్కడ పదవులు దక్కని వారికి నామినేటెడ్ పోస్టులిచ్చి సంతృప్తి పరుస్తున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత మందికి పదవులిస్తామని ఆశ పెట్టారు. కాగా కొన్ని కార్పొరేషన్లను చూస్తుంటే బాధేస్తుంది. ఆఫీస్, కనీసం కూర్చోడానికి కుర్చీ, అటెండర్ సైతం లేనివి ఉన్నాయి. రూపాయి లేకుండా ఆయా సంస్థలు ఏం చేయగలుగుతాయి? ఆయా తరగతులకు ఏం ఆర్థిక లబ్ధి చేకూరుస్తాయి? నిధుల్లేకుండా సామాజిక న్యాయం సాధ్యమేనా? కేవలం కొంత మందికి పదవులిచ్చి చేతులు దులుపుకుంటే ఆయా తరగతుల జనం మొత్తానికీ న్యాయం జరుగుతుందా? తరగతుల వారీగా ఎన్ని కార్పొరేషన్లు ఏర్పరిచినా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోతే ఆయా తరగతుల జనం పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుంటుంది. కూటమి తొలి బడ్జెట్‌లో కార్పొరేషన్లకు నిధులేమీ లేవు. వైసిపి చెప్పులనే కూటమి సర్కారు వేసుకుందని తెలుస్తూనే ఉంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## జార్ఖండ్‌లో గిరిజనులు గురి ఎవరు..?

15,344 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. మొత్తం 1 కోటి 37 లక్షల 10వేల 717 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 68,73,455 మంది పురుష ఓటర్లుండగా..68,36,959 మంది మహిళా ఓటర్లు, 303 మంది థర్డ్ జెండర్ ఓటర్లున్నారు. ఇక జార్ఖండ్ అసెంబ్లీ తొలి విడత పోలింగ్ అదే సమయంలో దేశంలో వివిధ స్థానాలకు జరుగుతున్న ఉపఎన్నికలకు సంబంధించి మినిట్-టూ-మినిట్ లైవ్ అప్‌డేట్స్ మీకోసం.

## బీజేపీ, కాంగ్రెస్ పోటాపోటీ

75 స్థానాలపైనే ప్రధాన పార్టీలు కన్నేశాయి. ఇంతకీ ఆ స్థానాలేంటి..? వాటినే పార్టీలు ఎందుకు టార్గెట్ చేశాయి..?మహారాష్ట్రలో ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. గెలుపు సాధించాలనే లక్ష్యంతో ప్రధాన పార్టీలు దూసుకుపోతున్నాయి. ఇక కోప్రి-పచ్‌పఖాడీ నుంచి సీఎం ఏక్‌నాథ్ షిండే నామినేషన్ దాఖలు చేశారు. షిండేపై ఉద్ధవ్ వర్గం నుంచి కేదార్ డిఘే పోటీ చేస్తున్నారు. బారామతి అసెంబ్లీ స్థానం నుంచి డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నామినేషన్ వేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇదే బారామతి నుంచి మాజీ సీఎం శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే, డిప్యూటీ సీఎం అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ పోటీ పడ్డారు. ఆ పోరులో సుప్రియా సూలే విజయం సాధించారు. ఇప్పుడు అజిత్ పవార్‌కు పోటీగా ఆయన తమ్ముడి కుమారుడు యుగేంద్ర పవార్‌ను బరిలోకి దింపారు. దీంతో బారామతి నియోజకవర్గం నుంచి మరోసారి కుటుంబ పోరుకు సిద్ధమైంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎన్డీఏ, ఇండియా కూటములు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ మహారాష్ట్ర ఎన్నికలని చెప్పొచ్చు. అందుకే.. మహారాష్ట్రలో భారీ విజయం సాధించి.. ప్రజల మద్దతు తమకే ఉందని చాటిచెప్పేందుకు పార్టీలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా బీజేపీ, శివసేన, ఎన్సీపీతో కూడిన మహాయతి అదే ప్రయత్నం చేస్తోంది. మరోవైపు.. పార్టీల్లో చీలికలతో కోల్పోయిన అధికారాన్ని తిరిగి సాధించేంద్నుకు కాంగ్రెస్, శివసేన (ఉద్ధవ్), ఎన్సీపీల కూటమి మహావికాస్ అఘాడీ ఉవ్విళ్లూరుతోంది. ఇదే క్రమంలో రాష్ట్రంలోని 75 స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య హోరాహోరీ కనిపిస్తోంది. 2019లో ముంబయిలో 12 చోట్ల బీజేపీ, కాంగ్రెస్ తలపడగా.. ఇందులో ఒకటి మాత్రమే కాంగ్రెస్ గెలచుకుంది. ఆ ఎన్నికల్లో బీజేపీ, శివసేన కలిసి పనిచేశాయి. ఈసారి అదే శివసేన ఉద్ధవ్ వర్గం కాంగ్రెస్‌తో కలిసి ఉంది. దీంతో ఏ పార్టీకి ఏ మేరకు ఫలితాలు వస్తాయో తెలియకుండా ఉంది. అలాగే.. ఉత్తర మహారాష్ట్రలో గత ఎన్నికల్లో రెండు పార్టీలు 6 సీట్లలో తలపడ్డాయి. కాంగ్రెస్ రెండు చోట్ల మాత్రమే విజయం సాధించింది. ఇక మరాఠ్వాడాలో ఇరు పార్టీలు 10 సీట్లలో తలపడగా.. కాంగ్రెస్‌కు మూడు స్థానాలు దక్కాయి. పశ్చిమ మహారాష్ట్రలో 7 సీట్లలో తలపడితే కాంగ్రెస్ రెండు స్థానాల్లో గెలిచింది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ నేరుగా 66 స్థానాల్లో పోటీలో పాల్గొంటే.. బీజేపీ 50, కాంగ్రెస్ 16 స్థానాల్లో మాత్రమే గెలుపొందింది. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అయితే.. వీటిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు గట్టిగా తలపడుతున్నవి 75 సీట్లలోనే. ఇవి కూడా విదర్భ, పశ్చిమ మహారాష్ట్ర, కొంకణ్‌లలోనే అధికంగా ఉన్నాయి. ఒక్క విదర్భలోనే 47 చోట్ల బీజేపీతో కాంగ్రెస్ తలపడుతోంది. ఎంవీఏ కూటమితో పశ్చిమ మహారాష్ట్రలో 32 చోట్ల.. ఉత్తర మహారాష్ట్రలో 17 చోట్ల, మరాఠ్వాడాలో 19 చోట్ల, కొంకణ్‌లో 33 చోట్ల పోటీ పడుతున్నది. మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో ముఖ్యస్థానాలను టార్గెట్ చేసిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఏ మేరకు సక్సెస్ అవుతాయో చూడాలి!

## అన్యాయం జరిగిందా ?

రామయ్య ఇలాంటి వాళ్లు పార్టీకి అండగా ఉన్నారు అని టిడిపి కార్యకర్తలు సైతం ప్రశంసించేవారు. ఈసారి కూటమి ఏర్పాటు దృష్ట్యా జవహర్ ఇంతకు ముందు గెలిచిన కొవ్వూరు, తన స్వస్థలం తిరువూరు రెండిట్లోనూ సీటు దక్కలేదు. దానితో 2024 లో గెలిచిన తర్వాత ఖచ్చితంగా నామినేటెడ్ పోస్టుల్లో జవహర్ కు సీటు దక్కుతుందని అందరూ భావించారు. విచిత్రంగా ఆయనకు రెండు లిస్టుల్లోనూ చోటు దక్కలేదు. దీనిపై ఆయన వర్గం అసంతృప్తికి లోనైంది. దీన్ని గుర్తించిన అధిష్టానం జవహర్ కు త్వరలో ఒక కీలక పదవి కట్టబెట్టబోతున్నట్టు ప్రచారం జరుగుతోంది.

**వర్ల రామయ్య, టీడీపీ పాలిట్ బ్యూరో సభ్యులు** : టీడీపీని గానీ, చంద్రబాబు కుటుంబాన్ని గాని ఎవరైనా ఏదైనా అంటే వెంటనే విరుచుకుపడే నేత వర్ల రామయ్య. ప్రస్తుతం టిడిపి పాలిట్ బ్యూరో మెంబర్ గా ఉన్న వర్ల రామయ్య కు పెద్ద పదవే కట్టబడతారంటూ చాలాసార్లు ప్రచారం జరిగినా రియాల్టీలో అది వర్కౌట్ కాలేదు. 2019 కు ముందు రాజ్యసభ సీట్ చేతిదాకా వచ్చి చివర్లో మిస్ అయ్యింది. రాజ్యసభ సభ్యుడిగా వర్ల రామయ్య పేరు దాదాపు ఖరారు అయిపోయిందనుకున్న సమయంలో అనూహ్యంగా తెరపైకి కనక మేడల రవీంద్ర పేరు ఫైనల్ అయింది. అయినప్పటికీ వర్ల రామయ్య పార్టీనే అంటిపెట్టుకొని ఉన్నారు. పార్టీ ఓడిపోయిన తర్వాత కూడా అప్పటి వైసిపి ప్రభుత్వం పై విమర్శలు గుప్పిస్తూనే వచ్చారు. ఇప్పుడు మళ్లీ టీడీపీ పార్టీ అధికారంలోకి రావడంతో రామయ్యకు మంచి పోస్ట్ దక్కుతుందని భావిస్తున్నా.. రెండు జాబితాల్లోనూ ఆయన పేరు లేదు. అయితే త్వరలోనే వర్ల రామయ్యకు చంద్రబాబు న్యాయం చేస్తారని ఆయన వర్గం నమ్మకం పెట్టుకుంది.

**వంగవీటీ రాధ** : 2019 కి ముందు టిడిపి ప్రభుత్వం లో జరిగిన సంచలన విషయం దివంగత నేత వంగవీటి మోహన రంగా కుమారుడు మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ టిడిపిలో చేరడం. అప్పట్లోనే ఆయనకు ఎమ్మెల్యే టికెట్ లేదా ఎమ్మెల్సీ పదవి ఇస్తారంటూ ప్రచారం జరిగింది. అయితే రకరకాల ఈక్వేషన్స్ నేపథ్యంలో అది వర్కౌట్ కాలేదు. ఇప్పుడు మళ్లీ టీడీపీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది కాబట్టి వంగవీటి రాధకు మంచి పదవి దక్కుతుందని అందరూ భావించారు. కానీ నామినేటెడ్ పోస్టుల జాబితాల్లోనూ ఆయన పేరు లేదు. దీనితో వంగవీటి రాధా వర్గం కాస్త అసంతృప్తికి లోనైనా త్వరలోనే చంద్రబాబు ఈ విషయంపై దృష్టి పెట్టి రాధా కు న్యాయం చేస్తారని ఆశిస్తున్నారు. పైపెచ్చు వంగవీటి రాధ భవిష్యత్ కు పవన్ కళ్యాణ్ మొన్నటి ఎన్నికల సందర్భంగా హామీ కూడా ఇచ్చారు. దానితో వంగవీటి రాధా కు కీలక పదవి తధ్యమని ఆయన సన్నిహితులు భరోసాతో ఉన్నారు.

**పిఠాపురం వర్మ** : తను ఎమ్మెల్యేగా పనిచేసిన నియోజకవర్గాన్నే ఇంటి పేరుగా మార్చుకున్న పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ కోసం తన నియోజకవర్గాన్ని త్యాగం చేశారు. ఆ సందర్భంగా వర్మ రాజకీయ భవిష్యత్తుకు తాను గ్యారెంటీ అంటూ చంద్రబాబు హామీ ఇచ్చారు. దానికి కట్టుబడి వర్మ సైతం గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ రికార్డు మెజారిటీ కోసం మన వంతు కృషి తాను చేశారు. అయితే ఒకటి అధికారంలోకి వచ్చి ఆరో నెలలో ప్రవేశించినా ఇంతవరకు వర్మకు కీలక పదవి ఏది దక్కలేదు. చంద్రబాబు ఇచ్చిన హామీని ఏ రూపంలో నిలపెట్టుకుంటారా అని వర్మ వర్గీయులు ఎదురుచూస్తున్నారు. ప్రధానంగా ఈ నలుగురే కనబడుతున్నా కోటమినుండి పదవులు ఆశిస్తున్న వారిలో దేవినేని ఉమ, బీద రవిచంద్ర ఇతర కీలక నేతలూ ఉన్నారు. మరి వీరి విషయంలో చంద్రబాబు,లోకేష్ ఆలోచన ఏ విధంగా ఉందో చూడాలి.

## పవన్ మద్దతు

కూడా బీజేపీ పెద్దలు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ రెండు రోజుల పాటు మహారాష్ట్రలోని కొన్ని కీలకమైన ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం చేయడానికి సిద్ధం అవుతున్నారు. ఏపీ అసెంబ్లీ ఈ నెల 11న స్టార్ట్ అయింది. బడ్జెట్ మీద చర్చ ముగియగానే ఈ నెల 16 17 తేదీలలో రెండు రోజుల పాటు పవన్ మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని అంటున్నారు. ఆయన వెంట జనసేన నాయకుడు, మంత్రి అయిన నాదెండ్ల మనోహర్ కూడా ఉంటారని తెలుస్తోంది. ఇక పవన్ మహారాష్ట్రలో ఎన్డీయే తరపున ప్రచారం చేయడానికి రెండు డేట్స్ ఇచ్చారు. ఈ నెల 20న మహారాష్ట్ర అసెంబ్లీకి పోలింగ్ జరగనుంది. ఈ నెల 18తో ఎన్నికల ప్రచారం అక్కడ ముగుస్తుంది. దాంతో ప్రచారానికి ముగింపునకు రెండు రోజులు ముందు పవన్ మహారాష్ట్రలో ఎంట్రీ ఇస్తే లాస్ట్ పంచ్ ఇచ్చినట్లు అవుతుందని అంటున్నారు. మరో వైపు చూస్తే పవన్ తెలుగు వారు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రచారం చేస్తారు అని అంటున్నారు. మరో వైపు చూస్తే రాజకీయ పార్టీలు అన్నీ ప్రచారంలో హోరెత్తిస్తున్నాయి. ఇప్పటికే ఎవరికి వారుగా ఎన్నికల మ్యానిఫేస్టోని రిలీజ్ చేశాయి. ఇవన్నీ పక్కన పెడితే పవన్ బీజేపీ కోసం వేరే రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం ఇదే మొదటి సారి. ఆయన గతంలో తెలంగాణలో కూడా బీజేపీ తరఫున అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల ప్రచారం చేశారు. కానీ హిందీ బెల్ట్ లో అది కూడా అటు ఇండియా కూటమి ఇటు ఎన్డీయే కూటమి ఢీ అంటే ఢీ కొడుతున్న మహారాష్ట్రలో పవన్ ఎన్నికల ప్రచారం నిర్వహించడం అన్నది మాత్రం చాలా విశేషంగా చెప్పాలి. ఈ ఎన్నికల ఫలితాలు కనుక ఎన్డీయే కూటమికి ఆశాజనకంగా వస్తే మాత్రం ఎన్డీయేలో పవన్ ప్రాధాన్యత మరింతగా పెరుగుతుంది. అదే సమయంలో ఆయనను జాతీయ స్థాయిలో మరింతగా ఫోకస్ పెంచి బీజేపీ ఆయన సేవలను వాడుకుంటుందని అంటున్నారు. మొత్తానికి ఏపీ నుంచి ఇతర రాష్ట్రాలలో ఎన్నికల ప్రచారం చేసిన వారిలో నాడు అన్న గారు, ఆ తరువాత చంద్రబాబు అయితే ఇపుడు పవన్ కళ్యాణ్ వారితో పాటుగా ఉంటారని అంటున్నారు. పవన్ పొలిటికల్ కెరీర్ కి కూడా ఇది మరో మెట్టుగా మారుతుందని కూడా విశ్లేషణలు అయితే ఉన్నాయి.

## దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు

వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంతి మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధి సంక్షేమం కోసం గూగుల్ షీట్ ఏర్పాటు చేసి జిల్లాలోని ఎంపీడీవో లను పొందుపరచి దివ్యాంగుల అవసరాలను గుర్తించాలని తెలిపారు.దివ్యాంగులుగా ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవడానికి ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. దివ్యాంగుల పునరావాస కేంద్రం అద్దె భవనంలో ఉన్నందున, భవనాన్ని పరిశీలించి, ప్రభుత్వ భవనంలోకి మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిడి సోషల్ వెల్ఫేర్, ఎం.సందీప్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యా నుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో 2023-24 సంవత్సరానికి 13 లక్షలు 22 వేల రూపాయలతో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు వీల్ చైర్స్, చెవికి సంబంధించిన పరికరాలు, చేతి కర్రలు తయారు చేసే మిషనరీ, ఆఫీస్ కు సంబంధించిన ఫర్నిచర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఎదుగుదల లేని పిల్లలను ముందుగా గుర్తించాలని తెలిపారు. ముందుగా గుర్తించిన 0 నుండి ఐదు సంవత్సరాలు పిల్లలను ఎదుగుదల పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్, సిడిపిఓ సిహెచ్ వి. నరసమ్మ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగులకు సంబంధించిన పిజి ఆర్ ఎస్ లో వచ్చే అర్జీలు స్వీకరించి, దివ్యాంగులకు అవసరమైన కృత్రిమ అవయవాలు ప్రతి మొదటి సోమవారం పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో, ఇన్చార్జి ఏడి, దివ్యాంగుల సంక్షేమ శాఖ,వి వి ఎస్. లక్ష్మణరావు, పీడి, డిఆర్డిఏ, డాక్టర్ రత్నాకర్, జి జి హెచ్ సూపరింటెడెంట్, డాక్టర్ లక్ష్మీ సూర్యప్రభ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జెడి, పిడి,ఉమా ఎడ్యుకేషనల్, టెక్నికల్ సొసైటీ, ఎస్పి. రెడ్డి, ఎస్ వి ఎస్ ఎన్ రెడ్డి, కే. నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌కు షర్మిల క్లాస్!

షర్మిల మరోసారి స్పందించారు. అవును... వైఎస్ జగన్ తన ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడంపై ఒక పక్షం నుంచి తీవ్ర విమర్శలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో వైసీపీ నేతలు అసెంబ్లీకి వెళ్లకూడదనే నిర్ణయాన్ని మొదటి నుంచీ తప్పుబడుతున్న ఏపీ పీసీ చీఫ్ షర్మిల మరోసారి తగులుకున్నారు! ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంటే ఏమిటో జగన్ కు చెప్పారు! ఈ సందర్భంగా స్పందించిన షర్మిల... ప్రతిపక్ష హోదా లేకపోతే మైకు ఇవ్వరని అంటున్నారు.. మైకు ఇవ్వకపోవడం మీ స్వయం కృతాపరాథమే అని అన్నారు. ఒకప్పుడు 151 సీట్లు ఇచ్చిన ప్రజలు.. ఈసారి 11 సీట్లకే పరిమితం ఎందుకు చేశారు?.. అని ప్రశ్నిస్తూ... మీ అక్రమాలు, అవినీతిని ప్రజలు గమనించారు కాబట్టే అని షర్మిల స్పష్టం చేశారు. ఈ సందర్భంగా... అసెంబ్లీకి పోను అనడం జగన్ అహంకారానికి, అజ్ఞానానికి నిదర్శనం అని చెప్పిన షర్మిల... ఈ గైర్హాజరీపై సమాధానం చెప్పాలని అన్నారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే అంటే... మెంబర్ ఆఫ్ అసెంబ్లీ అని చెప్పిన షర్మిల.. మీకు ఆ ఆలోచన లేదా.. మీకు ప్రజలు ఓట్లు వేసింది అసెంబ్లీకి వెల్లడానికి కాదా అని వైసీపీ ఎమ్మెల్యేలను ప్రశ్నించారు. ఇదే సమయంలో జగన్ కు అయితే అహంకారం ఉంది.. మీకు ఏమైంది అని ప్రశ్నించిన షర్మిల... ప్రజలు ఓట్లు వేసింది ఇంట్లో కూర్చి మాట్లాడటానికి కాదు కదా అని మరోసారి వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఓ పక్క బడ్జెట్ ప్రవేశపెడుతుంటే.. ఆ ప్రభుత్వాన్ని ప్రశ్నించేది ఎవరు..? ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టేది ఎవరు..? సర్కార్ దందాలను ప్రశ్నించేది ఎవరు..? అని నిలదీశారు! ఈ సందర్భంగా... మీకు ధైర్యం లేకపోతే రాజీనామా చేయాలంటూ వైసీపీకి లేఖ రాస్తునట్లు ప్రకటించిన షర్మిల... మీరు అసెంబ్లీకి వెళ్లకుంటే రాజీనామాలు చేయాలని.. లేదంటే ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలుగా అసెంబ్లీకి వెళ్లి ప్రజల సమస్యలను లేవనెత్తాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల.

## తెలంగాణ డబ్బు

తెలంగాణ కాంగ్రెస్ నేతలు అక్కడ ప్రచారంలో పాల్గొంటున్నారు. అందులోనూ ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పలు ప్రాంతాల్లో పాల్గొని ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే పలు పర్యాయాలు వెళ్లిరాగా.. రేపు మరోసారి రేవంత్ ప్రచారం కోసం వెళ్తున్నారు. అయితే.. ఈ క్రమంలో కేటీఆర్ పలు ఆరోపణలు చేశారు. తెలంగాణ నుంచి మహారాష్ట్రకు పెద్ద ఎత్తున నగదు తరలుతోందని ఆరోపించారు. మహారాష్ట్రతోపాటు ఇతర రాష్ట్రాలకూ ఇక్కడి డబ్బు చేరుతోందని పేర్కొన్నారు. తెలంగాణ, మహారాష్ట్రల మధ్య ఈసీ సెక్యూరిటీ పెంచాలని కోరారు. ఎన్నికల ముంగిట కేటీఆర్ ఆరోపణలతో ఈసీ ఏమేరకు స్పందిస్తుందో చూడాలి. అలాగే.. తెలంగాణ ప్రభుత్వం కాంట్రాక్టుల కేటాయింపుల్లోనూ అవినీతికి పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. అమృత్ 2.0లో భాగంగా తెలంగాణకు కేటాయించిన నిధుల్లో నుంచి రూ.1,137 కోట్ల పనులను ముఖ్యమంత్రి రేవంత్ తన బావ మరిదికి చెందిన కంపెనీకి అప్పగించారని ఆరోపించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తమ వద్ద ఉన్నాయన్నారు. ఆ పూర్తి వివరాలను కేంద్రం వద్ద బయటపెట్టేందుకే తాను ఢిల్లీ వచ్చినట్లు వెల్లడించారు. మొత్తం జరిగి 8,888 కోట్ల రూపాయల పనులపై విచారణ జరిపించాలని కోరినట్లు తెలిపారు. ఢిల్లీకి వెళ్లిన కేటీఆర్.. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలిసి టెండర్లు రద్దు చేయాలని కోరారు. ఆఫీస్ ఆఫ్ ది ప్రాఫిట్ నిబంధనను ముఖ్యమంత్రి రేవంత్ ఉల్లంఘించారని కేటీఆర్ ఆరోపించారు.

## ఓటు బ్యాంకు కాదు

పోషించారని కొనియాడారు. ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా మైనారిటీలకు కాంగ్రెస్ పార్టీ అవకాశమిచ్చిందని..కానీ, ప్రాంతీయ పార్టీలను గెలిపిస్తే కేంద్రంలో మోదీ సర్కార్ కు మద్దతిస్తాయని చెప్పారు. మోదీ పరివార్‌తో ఉండాలో గాంధీ పరివార్‌తో ఉండాలో నిర్ణయించుకోవాలని మైనారిటీలకు రేవంత్ సూచించారు. అయితే, ముస్లిములు అప్పుడప్పుడు కాంగ్రెస్ పై అలుగుతుంటారని అన్నారు. అయినాసరే, వారిని తాము ఓటర్లుగా చూడబోమని, సోదరులుగా, కుటుంబ సభ్యులుగా చూస్తున్నామని తెలిపారు. మైనారిటీ అభ్యర్థులు ఎమ్మెల్యేగా గెలిపించుకోలేదని, కాబట్టి మైనారిటీ మంత్రి అవకాశం లేదని చెప్పారు. అందుకే, షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారుగా నియమించామని, అమీర్ అలీ ఖాన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చామని గుర్తు చేశారు.

## పెట్టుబడుల వెల్లువ

ఏర్పాటు చేస్తామని రిలయన్స్ ప్రకటించింది. రెండేళ్లలో బయోగ్యాస్ ప్లాంట్ల నిర్మాణం పూర్తవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రభుత్వం తరపున రిలయన్స్ ఎనర్జీకి అన్ని రకాల సహకారం అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఇవాళ చాలా ముఖ్యమైన రోజన్నారు. రైతులకు రూ.30 వేలు చొప్పున ఇచ్చేలా పాలసీ ఉంటుందని తెలిపారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేల ఉద్యోగాలు దీని వల్ల లభిస్తాయన్నారు. ఏపి ది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అయితే రిలయన్స్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చేయాలని కోరారు. 25 సంవత్సరాల్లో 57వేల 650 కోట్ల బెనిఫిట్ వస్తుందని చంద్రబాబు తెలిపారు. 500ప్లాంట్ లు పూర్తిచేస్తే రిన్యూవబుల్ ఫ్యూయల్ 9 లక్షల 35వేల ఎల్ సి బిలకు రిప్లేస్ మెంట్ వస్తుందని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రులు లోకేష్, గొట్టిపాటి రవి, టిజి భరత్ లను సిఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. అతి స్వల్పకాలంలో ఈ ఎంవోయూ కోసం లోకేష్ బాగా పనిచేశారన్నారు. లోకేష్ కు 20 లక్షల ఉద్యోగాలు టార్గెట్ ఇచ్చామని, ఆ దిశగా ఆయన ముందుకు వెళుతున్నారని ప్రశంసించారు. మంత్రి గొట్టిపాటి రవి కూడా ఒప్పందం కార్యరూపం దాల్చడానికి బాగా సహకరించారన్నారు.

## పోటీలో కూటమి లేకుండానే
# ఎమ్మెల్సీ ఎన్నిక ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : ఉమ్మడి విజయనగరం జిల్లాలో స్థానిక సంస్థల కోటాలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో టీడీపీ కూటమి నుంచి ఎవరూ పోటీ చేయకపోవడం విశేషం. నవంబర్ 11తో నామినేషన్ల స్వీకరణ ఘట్టం ముగిసిన వేళ వైసీపీ నుంచి బొబ్బిలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శంబంగి చిన అప్పలనాయుడు మాత్రమే నామినేషన్ దాఖలు చేశారు.టీడీపీ కూటమి నుంచి అయితే ఎవరూ పోటీలో లేరు అని తెలుస్తోంది. అయితే విచిత్రంగా ఇప్పటిదాకా ఈ స్థానానికి ఎమ్మెల్సీగా పనిచేసిన ఇందుకూరి రఘురాజు సతీమణి ఇందుకూరి సుధారాణి ఇండిపెండెంట్ గా తన నామినేషన్ ని దాఖలు చేశారు. దాంతో ఇది కూటమి వెనక నుంచి ఆమె చేత నామినేషన్ వేయించిందా అన్న చర్చ సాగుతోంది. అదే టైంలో ఇందుకూరి రఘురాజు సొంతంగా నిర్ణయం తీసుకుని తన సతీమణిని బరిలో నిలబెట్టారా అన్న కొత్త చర్చ కూడా సాగుతోంది. నిజానికి కూటమి తరపున గట్టి పోటీ లేకపోతే శంబంగి విజయం సునాయాసం అవుతుంది. కానీ చివరి రోజు ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థుల నామినేషన్లు దాఖలు చేశారు. దాంతో ఎన్నికలు అనివార్యం అవుతున్నాయి. ఈ ఇద్దరు ఇండిపెండెంట్లూ కూడా ఎస్ కోట నియోజకవర్గం నుంచే ఉండడం విశేషం. వారిలో ఒకరు ఈ సీటుకు ఇప్పటిదాకా ఎమ్మెల్సీగా వ్యవహరించిన ఇందుకూరి రఘురాజు సతీమణి సుధారాణి. ఆమె ఎస్ కోట మండలం బొడ్డవరం గ్రామానికి చెందిన వారు. ఆమె ఆఖరు నిముషంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం/ నవంబర్/13/2024

www.viswamvoice.com




## నవంబర్ 14 నుండి క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహణ

### జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అమలాపురం నవంబర్ 12 నాన్ కమ్యూనకబుల్ వ్యాధులు (ఎన్. సి. డి.) 3.0 ఇంటింటి సర్వే ఈనెల 14 నుండి 9 నెలల పాటు నిర్వహించ బడుతుందని దీనిలో ప్రధానంగా నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ గర్భాశ య క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు మంగళవారం ఇంటింటిసర్వే ముద్రించిన గోడ పత్రికను ఆయన ఛాంబర్ నందు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే 9 నెలల పాటు వారంలో మంగళ, బుధ, గురు వారాలలో ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి ,ఆశా వర్కర్లు ఇంటింటి సర్వే లో పాల్గొని వ్యాధులను గుర్తిస్తారని ఆయన తెలిపారు. రోజువారి 15 గృహాల నుండి 20 గృహా లను వీరు సందర్శించి వ్యాధులను గుర్తించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సర్వేలో గర్భాశ య క్యాన్సర్ వైద్య పరీక్షల కొరకు దగ్గర్లోని ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం వద్దకు తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ సర్వే లో గుర్తించిన క్యాన్సర్ కేసు లు మరియు అనుమానిత కేసులు మెరుగైన వైద్య సేవల కోసం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తర లించి చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, అదనపు డిఎం అండ్ హెచ్ ఓ సి హెచ్ వి భరత లక్ష్మి, ఎన్సిడి కోఆర్డినేటర్ జాన్ లెవ్వి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో బ్లడ్ డొనేషన్ క్యాంప్!





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలు, పి. జి.కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు కాకినాడ రెడ్ క్రాస్ సంస్థకు 108 యూనిట్లు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో యానిమేషన్ ఎం.సీ.ఏ విద్యార్థులు కూడా పాల్గొనడం విశేషం.విద్యార్థులు పోటీపడుతూ రక్తదానం చేయడం జరిగింది.బి.సి రాయ్ అవార్డు గ్రహీత డాక్టర్ కర్రి రామారెడ్డి రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మరియు ఆదిత్య యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు,డాక్టర్ బిహెచ్.వి.రమాదేవి, కె.మహేశ్వరి,పోలుకొండ సాయి పాల్గొన్నారు.నేటికి డా.జి.వి. ఎస్.నాగేశ్వరరావు 64 సార్లు, డాక్టర్ బి హెచ్.వి.రమాదేవి 14 సార్లు,డా.సోనూ దుర్గాప్రసాద్ 26 సార్లు ,పి.సాయి 6 సార్లు రక్తదానం చేసినట్లు డాక్టర్ జి.వి. ఎస్.నాగేశ్వరరావు చెప్పారు. డాక్టర్ కర్రి రామారెడ్డి రక్తం కూడా ఒక అవయవమని, రక్తదానం చేసిన కొద్దీ హుషారు పెరిగి, చురుకుదనం వస్తుందని, వాట్సాప్ లో కిడ్నీ దానమును , కళ్ళదానం గురించి అనేక కథలు ప్రచారం అవుతున్నాయని ఇవి మూఢనమ్మకాలని ,ఎవరు ఇటువంటి విషయాలు నమ్మవద్దని, కిడ్నీ దానం చేయాలంటే చాలా విషయాలు శ్రద్ధ తీసుకోవాలని ,అందుకే బంధువులలోనే ఇస్తారని అది నిల్వ ఉంచడం అసాధ్యమని తెలియజేశారు. అదేవిధంగా నేత్రదానం మీద కూడా కథలు వస్తున్నాయని నమ్మవద్దు అని చెప్పారు. డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి మాట్లాడుతూ నాగేశ్వరరావు , రమాదేవి అనేక ఎన్.ఎస్.ఎస్. కార్యక్రమాలు తమ బృందంతో చేస్తున్నారని,తను రాత్రి దక్షిణ భారత ప్రచార సభకు వెళ్లి హీరోజే వచ్చానని, తమ మహిళా కళాశాల కూడా రక్తదానంతోనే ప్రారంభమైందని, ఇలా రెడ్ క్రాస్ కి గవర్నమెంట్ హాస్పిటల్ కి రక్తదానం చేయడమే కాక, ఎప్పుడైనా ఎవరికి అవసరమైనా కూడా తమ విద్యార్థిని విద్యార్థులు రక్తదానం ఇస్తూ ఉంటారని తెలియజేశారు. ప్రాణదానం చాలా మిన్నని రక్తదానం కూడా అవయవ దానమని రామారెడ్డి వల్ల తెలిసిందని వారు అనేక డిగ్రీలు పొంది బంగారు పథకాలు పొందారనీ ,తమ అమూల్యమైన సమయాన్ని తమ కళాశాలలో రక్తదాన శిబిరం కోసం వెచ్చించి నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.రెడ్ క్రాస్ సొసైటీ కి చెందిన కె.వి.రమణ , జి.ఎస్.వి ఎ.బి.ఎస్.మహాలక్ష్మి, ఐ.ఆర్. సి.ఎస్.ఎం.సి,డాక్టర్ కె.వి రమణ, వైఆర్.ఎస్సి నోడల్ ఆఫీసర్స్ జీ.వీ.ఎస్.నాగేశ్వర రావు,డాక్టర్ బి హెచ్.రమాదేవి, ప్రిన్సిపాల్స్ సి హెచ్. ఫణికుమార్, ఎస్కేఎన్. రెహమాన్, చంద్రశేఖర్ రామకృష్ణులు, కాకినాడ సిబ్బంది యైన,డా.ఎన్.సి.పరాశర, ఏ.ఓ.పి.అప్పల రాజు, టెక్నీషియన్లు సి హెచ్.డేవిడ్, ప్రవీణ్ లు,డ్రైవర్,హెల్పర్ అలీషా, అటెండర్ పి. నాగపద్మ , ఉభయ కళాశాలకు చెదిరి ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఈ కార్యక్రమానికి సహకరించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. నాయకుడు జి.వినయ్,మౌనిష్ , సూర్య,మనోజ్,అభి,చిన్నా పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తే విజయం

### ఎంపీఎస్ విద్యాసంస్థల్లో 25వ క్రీడా పోటీలు ప్రారంభం



**మండపేట న్యూస్ :** విద్యార్థులకు మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యాన్ని పెంచేవి కేవలం శారీరక ఆటలు మాత్రమేనని రాయవరం ఎస్ఐ పి.బుచ్చిబాబు అన్నారు. మండపేట ఎంపీఎస్ స్కూల్లో మంగళవారం జరిగిన 25వ వార్షిక క్రీడా పోటీల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏటా వైభవంగా నిర్వహించే ఎంపీఎస్ క్రీడా పోటీలు ఆ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎస్ఐ బుచ్చిబాబు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలను ఆడించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యం పెరిగి ఉన్నత శిఖరాలను అవరోదిస్తారన్నారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు కేవలం చదువు పైన మాత్రమే దృష్టి పెడుతున్నారని దీని ద్వారా పిల్లలు ఒత్తిడి గురవుతున్నారన్నారు. ప్రతి పాఠశాలలో కూడా తప్పనిసరిగా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువగా సెల్ ఫోన్లు, కంప్యూటర్లలో ఆన్లైన్ గేమ్స్ మాత్రమే ఆడుతున్నారని ఈ ఆటల ద్వారా ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. అదే ఫిజికల్ గేమ్స్ ఆడి ఎంతోమంది అనేక ప్రభుత్వ ఉద్యోగాలను స్పోర్ట్స్ కోటలో సాధించారన్నారు. శారీరక ఆటలకు ప్రాధాన్యత ఇచ్చిన ఎంపీఎస్ విద్యా సంస్థల యజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి విద్యార్థి నిత్యం కొత్త విషయాలు తెలుసుకోవాలనే జిజ్ఞాసతో ఉండాలన్నారు. ప్రతి సందేహం పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకునే విధంగా ప్రశ్నించే తత్వాన్ని కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు చురుగ్గా వుంటేనే విద్యలో ఉన్నతి సాధించగలరన్నారు. ఇలా చురుకుగా ఉండాలంటే అవి క్రీడలు తోనే సాధ్యమన్నారు. ఎంపీ ఎస్ విద్యాసంస్థల అధినేత వల్లూరి చిన్నారావు మాట్లాడుతూ రెండు రోజులు పాటు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపే విధంగా పోటీలు జరుపుతామన్నారు. తొలుత స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు లయబద్ధమైన మార్చ్ ఫాస్ట్ నిర్వహించి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాయవరం ఎస్సై పి.బుచ్చిబాబుకి గౌరవ వందనం సమర్పించారు. ఎస్సై బుచ్చిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించగా, ఎంపిఎస్ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు క్రీడా జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్సై క్రీడాజ్యోతిని వెలిగించి జండా ఊపి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సిరెళ్ల గణేష్, పీఈటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల రామస్వామికి పదవిపై జనసేన హర్షం



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు, పెద్దాపురం శాసనసభ నియోజకవర్గం జనసేన పార్టీ బాధ్యులైన తుమ్మల రామస్వామి(బాబు)ని కాకినాడ పట్టణ ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ – కుడా) చైర్మన్ పదవి వరించడం పట్ల జిల్లా జనసేన పార్టీ హర్షం వ్యక్తం చేస్తోంది. జిల్లా నలుమూలల నుంచి ఎన్.డి.ఎ. పార్టీ శ్రేణులు పెద్దాపురం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి అభినందనల్లో ముంచెత్తు తున్నారు. ఈ వరుస క్రమంలో జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, పిఠాపురం నియోజకవర్గం జనసేన నేత, సాయిప్రియా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సామాజిక సేవా మూర్తి, కత్తిపూడి సాయిప్రియా ట్రేడర్స్ యజమాని జ్యోతుల శ్రీనివాసు తుమ్మల రామస్వామిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. పెద్దాపురం జనసేన పార్టీ కార్యాలయంలో మంగళ వారం ఉదయం 11 గంటలకు బాబును శ్రీనివాసు తన పరివారంతో కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, పూల గుత్తె, జ్ఞాపికను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి జ్యోతుల శ్రీనివాసు ప్రశంసా పూర్వకంగా ఉత్సాహంగా మాట్లాడారు. 1994 నుంచి బాబు స్వచ్ఛ రాజకీయం నెరపుతున్న మహోన్నత నేతని జ్యోతుల ప్రశంసించారు. ఈయనకు మెట్ట ప్రాంత రాజకీయాల పట్ల ఎంతో పూర్తి అవగాహన ఉందన్నారు. రాజకీయాల్లో నీతి నిజాయితీ, నిబద్ధత, పట్టుదలతో అంచెలంచెలుగా రామస్వామి ఎదుగుతూ వస్తున్నారని పేర్కొన్నారు. దానికి నిదర్శనమే నేటి "కుడా" ఛైర్మన్ గిరి వరించడం అన్నారు. 2024 ఎన్నికల్లో ఎన్.డి.ఎ. కూటమి కాకినాడ పార్లమెంటు అభ్యర్థి, అసెంబ్లీ అభ్యర్థుల గెలుపునకు బాబు ఎంతో కృషి చేశారు అన్నారు. ఇటువంటి సేవలందిస్తున్న తుమ్మల రామస్వామి సేవలను గుర్తించిన జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక మక్కువతో రామస్వామిని "కుడా" ఛైర్మనుగా నియమించడం పార్టీ శ్రేణులకు సంతోషకరమైన విషయం అన్నారు. ఈ ప్రాంతం పట్ల పూర్తి అవగాహన కలిగిన నేతగా "కుడా" ద్వారా అనేక సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన తమ వంతు సహాయ సహకారాలను రామస్వామికి సంపూర్ణంగా అందించి జనసేన పార్టీకి ప్రజల్లో మంచి పేరు తీసుకు వస్తామని జ్యోతుల శ్రీనివాసు తన మనోభీష్టాన్ని వ్యక్తం చేశారు. తుమ్మల రామస్వామి టబాబుఊని "కుడా" ఛైర్మనుగా నియమించి నందుకు పవన్ కు, పార్టీ సిద్ధాంత కర్తలకు, పెద్దలకు జిల్లా జనసేన పార్టీ శ్రేణుల తరఫున జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ కృతజ్ఞతలను తెలిపారు. జ్యోతుల శ్రీనివాసు వెంట దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటి చెర్మన్ శాఖా నాగేశ్వర రావు, దుర్గాడ వార్డు సభ్యులు వెలుగుల సతీష్, దుర్గాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటి మాజీ చెర్మన్ కందా శ్రీనివాసు, దుర్గాడ మాజీ ఎంపీటీసీ సభ్యులు కొమ్మూరి కృష్ణ, కొప్పుల చక్రదర్, జ్యోతుల వాసు, కాపారపు వెంకటరమణ టపూసలుఊ, మేడిబోయిన శ్రీను, జ్యోతుల గోపి, కోలా శివ, శాఖా సురేష్, సఖినాల లచ్చబాబు తదితరుల ఉన్నారు.

## అట్టహాసంగా గోపిమూర్తి నామినేషన్



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్సికి పిడిఎఫ్ అభ్యర్థిగా బొర్రా గోపిమూర్తి నామినేషన్ సోమవారం అట్టహాసంగా జరిగింది. ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల ఆధ్వర్యాన భారీ ర్యాలీగా వచ్చి ఆయన కలెక్టరేట్లోని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ను దాఖలు చేశారు. ఆయన వెంట పిడిఎఫ్ ఎంఎల్సిలు కెఎస్.లక్ష్మణరావు, ఇల్ల వెంకటేశ్వరరావు ఉన్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఉదయం 7.30కు భీమవరం నుంచి ర్యాలీగా బయలుదేరి ఏలూరు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం, మండపేట, రామచంద్రపురం మీదుగా ఉదయం 11.30 గంటలకు ఆయన కాకినాడ చేరుకున్నారు. స్థానిక అన్నమ్మ ఘాటీ నుంచి ర్యాలీగా బాలాజీ చెరువు సెంటర్ మీదుగా మధ్యాహ్నం 12 గంటలకు కలెక్టరేట్కు చేరుకున్నారు. నామినేషన్ అనంతరం కలెక్టరేట్ సమీపంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన బహిరంగ సభ జరిగిది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎల్సి కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ షేక్ సాబ్జీ అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైందన్నారు. గోపీమూర్తిని గెలిపించుకోవడం ద్వారా సాబ్జీకి ఘనమైన నివాళులు అర్పించాలన్నారు. అలాగే కాకినాడలో త్వరలో జరగనున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవాలకు ఈ గెలుపును కానుకగా ఇవ్వాలని కోరారు. శాసన మండలి పునరుద్ధరణ అయిన తర్వాత 16 స్థానాలకు ఎనిమిది స్థానాల్లో యుటిఎఫ్ బలపరిచిన అభ్యర్థులను నిలిపిందన్నారు. నాడు గెలుస్తారో లేదో తెలియని సమయంలో కూడా ఏడు స్థానాల్లో విజయం సాధించామన్నారు. ఇందుకు కారణం యుటిఎఫ్ కార్యకర్తలు, అభిమానులు మాత్రమే అన్నారు. 2007లో పిడిఎఫ్గా ఏర్పడిన 17 ఏళ్లలో 13 మంది గెలుపొందిన చరిత్ర పిడిఎఫ్కే ఉందన్నారు. గోపిమూర్తిని కూడా గెలిపించుకుని బలాన్ని చాటాలన్నారు. 2006లో కాంట్రాక్టు అసోసియేషన్ ఏర్పడడానికి పిడిఎఫ్నే కారణమన్నారు. పిడిఎఫ్ ఎంఎల్సిల పోరాటం వల్లే కాంట్రాక్టు సిబ్బంది వేతనాలు పెరిగాయని గుర్తు చేశారు. ప్రస్తుతం వారి రెగ్యులర్ కోసం పోరాటం నిర్వహిస్తున్నామన్నారు.

## కులఉద్యమాలే కూటమికి అంతర్గత అజెండా

### పవన్ కళ్యాణ్ సాక్షిగా కాపుల్లో చీలిక • గౌడ శెట్టి బలిజల్లో అంతరాయం వెనుక ఆంతర్యం ఏమిటి

### భవిష్యత్లో అన్ని కులాల్లోను ఏ బి సి డి వర్గీకరణ ఉద్యమాలు తప్పవు • చంద్రబాబు కూటమి రాజతంత్రం

### కుల చిచ్చుల పై "మేడా శ్రీనివాస్" విశ్లేషణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఒంటరి,తెలగ,బలిజ లకు ప్రాధాన్యత లేకుండా "కాపు సంక్షేమం అభివృద్ధి సంస్థ ను ఏర్పాటు చేయటం వెనుక ఆ వర్గంలో చీలికకు కుట్ర చేయటం కాదంటారా.. ! గోదావరి,కృష్ణా ,గుంటూరు జిల్లాల్లో కాపులతో రాయలసీమ లో గల ఒంటరి,తెలగ, బలిజ లను వేరు చేయటంలో ఆంతర్యం ఏమిటో కూటమి ప్రభుత్వం వివరణ ఇవ్వగలదా.. ! పవన్ కళ్యాణ్ నిజాయితీగా స్పందించ గలరా.. ! ఇప్పటి వరకు కాపు,ఒంటరి , తెలగ, బలిజలు ఒక్కటిగానే రాజకీయ ప్రస్థానంగా సాగించారు.ఇక నుండి కాపు అభివృద్ధి సంస్థతో కలిసి ప్రయాణం చేయటం ఆ వర్గాలకు సాధ్యం అవుతుందా..! అదే విధంగా ఎన్నో ధశాబ్దలుగా గౌడ, శెట్టి బలిజలు ఐఖ్యతతో ఇప్పటి వరకు కలిసి మెలిసి రాజకీయ ప్రయాణాలు సాగించారు.నేడు ఆ రెండు వర్గాలను వేరు చేసి వారి రాజకీయ భవిష్యత్ కు అంతరాయంతో బీటలు వేస్తున్నారు. గౌడ ,శెట్టి బలిజల్లో మంత్రి అనగాని సత్య ప్రసాద్ ,మరో మంత్రి వాసంశెట్టి సుభాష్ ల సాక్షిగా భవిష్యత్ రాజకీయాల్లో ఎవరు రాజకీయ లబ్ది పొందుతారు అనే నిజం చంద్రబాబుకే ఎరుక. చంద్రబాబు కూటమి పవన్ కళ్యాణ్ సాక్షిగా కాపులకు , అనగాని , వాసంశెట్టి ల సాక్షిగా గౌడ, శెట్టి బలిజలకు రాజకీయ ఇబ్బందులు ,అంతరాయాలు ముందు ముందు తప్పవు. ఇప్పటి వరకు కాపు ఉద్యమాలు నడిపిన ముద్రగడ పద్మనాభం, చేగొండి హరి రామజోగయ్య, దాసరి నారాయణరావు, వంగవీటి మోహన్ రంగారావు, మిరియాల వెంకటరావు ,పిల్లా వెంకటేశ్వర రావు ,బేతు రామ్మోహన్ రావు వంటి వారు కాపు, ఒంటరి, తెలగ, బలిజలను కలుపుకుని రాజకీయ ఉద్యమాలు చేసారనటంలో ఏ మాత్రం సందేహం లేదు. పవన్ కళ్యాణ్ అనాలోచితం కారణంగా కాపుల్లో రాజకీయ శక్తి నిర్వీర్యం అవుతుంది. పవన్ కళ్యాణ్ పిఠాపురం సాక్షిగా నేడు కాపులకు చేస్తున్న ద్రోహంగా భావించాలి. స్థానికేతరులను గెలిపించుకుంటే ఇలాంటి ఘోరాలే జరుగుతాయంటు ఇప్పటికే పిఠాపురం ప్రజలు గుసగుసలు వినిపిస్తుండటం విశేషం. మంత్రులు అనగాని సత్య ప్రసాద్,వాసంశెట్టి సుభాష్ లకు సైతం ఆ వర్గాల్లో వ్యతిరేకత తప్పదంటు ఇప్పటికే వర్గ చర్చలు మొదలయ్యాయి.ఈ పరిస్థితుల తో ఆ మంత్రులకు ముందు ముందు గడ్డు పరిస్థితులు ఎదురుకాక తప్పవు. మాల,మాదిగల్లో ఏ,బి,సి,డి చిచ్చు ఆదికాలంలో పెద్దగా ఎవరు పట్టించుకోలేదు. కాలానుగుణంగా ఆ వర్గాల్లో ఏర్పడిన అంతరాయం తెలిసినదే నని,భవిష్యత్ లో కాపు,ఒంటరి, తెలగ,బలిజల్లోను,గౌడ, శెట్టిబలిజల్లోను ఆ తరహా పేచీలు తీసుకురావటమే కులాల కార్పొరేషన్ లతో చంద్రబాబు కూటమి ధీర్ఘకాలిక కుట్ర అని గుర్తించండి. కాపు ,ఒంటరి ,తెలగ,బలిజల "బిసి" ఉద్యమ రాజకీయ లక్ష్యం ఒక్కటై నప్పటికి కాపు లకు ఒక్కటే కార్పొరేషన్ ఏర్పాటు చేయటం సామాజిక రాజకీయ కుట్ర కాదంటారా ! గౌడ – శెట్టిబలిజల ప్రభుత్వ రిజర్వేషన్ కేటగిరి ఒక్కటే అయినప్పటికీ వారికి వేరు వేరుగా కార్పొరేషన్ల ను ఏర్పాటు చేయటంలో చంద్రబాబు కూటమి రాజకీయ ఆంతర్యం ఏమిటో గమనిస్తున్నారా ! పవన్ కళ్యాణ్ పదే పదే చెప్పిన సమానత్వం నేడు ఏమైంది . ఒకప్పుడు కాపు నాయకుడు కీర్తి.శే.పిల్లా వెంకటేశ్వరరావు పవన్ కళ్యాణ్ ను ఉద్దేశిస్తు కాపులు మద్దత్తు పవన్ కళ్యాణ్ కు ఉండదు అని చేసిన ప్రకటనకు బదులుగా పవన్ కళ్యాణ్ కాపులు మద్దత్తు ఎవడు అడిగాడు అని ప్రతి విమర్శ చేసి అదే కాపుల దయతో పిఠాపురం లో గెలవటం నిజం కాదా ! కాపుల దయతో పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే కావటం చంద్రబాబు దయతో ఉప ముఖ్యమంత్రి కావటం నిజం కాదా.. ! ఆ నిజాన్ని పవన్ కళ్యాణ్ ఒప్పుకో గల దమ్ము ధైర్యం వుందా ! పవన్ కళ్యాణ్ సాక్షిగా జరిగిన కుల కార్పొరేషన్ల వేలం పాటల్లో కాపుల భవిష్యత్ పై విషం కక్కుతున్నది ఎవరు పవన్ కళ్యాణ్ గారు అందు చర్చకు సిద్ధమా ! చంద్రబాబు కూటమి వ్యూహం కాపుల నెత్తిపై పవన్ కళ్యాణ్ చేత ,గౌడ ,శెట్టిబలిజల నెత్తిపై వాసంశెట్టి ,అనగాని చేతనే బస్మాశుర హస్తం పెట్టించటం నిజం నిజం కాదంటారా ! నిధుల లేని కార్పొరేషన్లు , అధికారం లేని ఉత్తుత్తి మంత్రిత్వ శాఖలు చంద్రబాబు కూటమిలోనే ఉండటం ఆంధ్రుల దురదృష్టం .. 2029 ఎన్నికలకు ప్రధాన కులాల్లో ఏ బి సి డి వర్గీకరణ ఉద్యమాల కు అగ్గి రాజేయటమే కూటమి ముఖ్య రాజకీయ కుట్ర అని గమనించాలి.ఆ వర్గ ప్రజలు అప్రమత్తంగా వుండాలి.



## స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీస్ అసోసియేట్ ప్రెసిడెంట్‌గా చింతా

**రాయవరం, విశ్వ వాయిస్ న్యూస్:** ది స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీస్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్‌గా చింతా సురేష్ ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని ఆయన విలేకరులకు తెలిపారు. జిల్లా విద్యాశాఖ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, చింతా సురేష్ అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చింతా మాట్లాడుతూ ఉద్యోగులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ,తనను అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న వారందరికీ చింతా కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సంఘ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం, కార్తీక వన సమారాధన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో 2,000 మంది పైబడి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఉదయం ఆలయం వద్ద గల ఉసిరి చెట్టు పచ్చిగోళ్ళ శ్రీనివాస్, గాదె సుబ్బారావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సంఘ పచ్చిగోళ్ళ జనార్దనరావు, కళ్యాణమండపము, కొల్లూరి గున్నయ్య మినీ కళ్యాణ మండపము, వాసవి ఫంక్షన్ హాల్ నందు భోజన ఏర్పాట్లు సంఘ అధ్యక్షులు నంబూరి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి నంబూరి నరేష్, కోశాధికారి కొమ్మూరి వేంకటాచల ప్రసాద్, కార్తీకవన సమారాధన కమిటీ చైర్మన్ సింగశెట్టి కుమార్, కో చైర్మన్లు బోనగిరి పంచముఖి, చక్కా ప్రవీణ్, కోశాధికారి నిట్టాల శ్రీరామ్ తదితరులు వారి సేవలను అందించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కంచర్ల బాబి, కోశాధికారి కంచర్ల కృష్ణమోహన్, పోశెట్టి సూరిబాబులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అమలాపురంలో కొత్త వారదులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి


- సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ
- జిల్లా కలెక్టర్ అర్ మహేష్‌కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నవంబర్ 12: రాజమహేంద్రవరం కాకినాడ ల నుండి నేరుగా ఓడలరేవు ప్లాంటుకు (ఓఎన్ జిసి) చమురు సహజ వాయువుల సంస్థకు చెందిన భారీ వాహనాలు సులభతరంగా చేరుకునే విధంగా అమలాపురం పరిసర ప్రాంతాలు పట్టణంలో రోడ్లు, వంతెనలు, విస్తరణ కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు రహదారులు భవనాల శాఖ, పంచాయతీరాజ్, స్థానిక పురపాలక, జల వనరులు, డ్రైనేజీ శాఖల ఇంజనీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రహదారులు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి రాము, డివిజనల్ ఇంజనీర్ డివిఎస్ వర్మ, జల వనరుల శాఖ డిఈ బి శ్రీనివాసరావు, స్థానిక పురపాలక పట్టణ శాఖ ఇంజనీర్లు, డ్రైనేజీ విభాగం డివిజనల్ ఇంజనీర్ ఎం వి ఎస్ కిషోర్, వివిధ విభాగాలకు చెందిన ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుతో కలిసి పని చేయడం నా అదృష్టం

- నాయకులను తీర్చిదిద్దే ఫ్యాక్టరీ సీఎం బాబు
- వర్క్‌షాప్‌లో చాలా విషయాలు నేర్చుకున్నాం
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమరావతి – ఆంధ్ర రాష్ట్ర రథసారథి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన మార్క్ ఈ బడ్జెట్లో సుస్పష్టంగా కని పించిందని,కూటమి సర్కార్ ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ చూస్తే ప్రతి ఒక్కరికి ఈ విషయం అవగతం అవుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల రెండో రోజైన మంగళవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్‌లో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ 2024-25 బడ్జెట్ పట్ల అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం వెల్లి విరుస్తుందని, అభివృద్ధి, సంక్షేమం కలబోతగా బడ్జెట్ ఉందని అన్ని వర్గాల ప్రజలు, అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ పెద్ద పీట వేశారని సుభాష్ పేర్కొన్నారు.రాష్ట్ర బడ్జెట్లో సమతుల్యత పాటించడం ద్వారా అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వానికి జై కొడుతున్నారని,ఇది మంచి శుభ పరిణామం అన్నారు.రాష్ట్ర భవిష్యత్తును స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపకల్పన చేశారని మేధావులు విశ్లేషిస్తున్నారని, సామాన్య,మధ్యతరగతి ప్రజల నుంచి, విద్యావంతుల వరకు బడ్జెట్ కేటాయింపులపై సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘ అనుభవం స్పష్టంగా కనిపిస్తుందని మంత్రి సుభాష్ తెలిపారు.నాడు ఒక్కో కుటుంబంలో ఒక ఉద్యోగి ఉండాలనే నినాదం నుంచి ఇప్పుడు ఒక్కో కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త ను తయారు చేయాలనే నినాదం, దృఢ సంకల్పంతో ప్రభుత్వం వడివడి గా ముందుకు అడుగులు వేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు, అవకాశాల కల్పన, సంపద సృష్టి, మౌలిక సదుపాయాలు,సహజ వనరులు,మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని, ఈ వనరులను, రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను, అవకాశాలను సక్రమంగా వినియోగించుకుంటే భావితరాలు కు ఒక స్వర్ణ యుగమే అని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ చీకటి పాలనను అధిగమించి ప్రగతి పునః ప్రారంభనికి ఇది తొలిమెట్టుగా చెప్పుకోవచ్చు అన్నారు. గత జగన్ ప్రభుత్వం బటన్ నొక్కుడు కార్యక్రమం తప్ప అభివృద్ధి వైపు కన్నెత్తి చూడలేదని విమర్శించారు.లోప భూయిష్ట ఎక్సైజ్,ఇసుక విధానాలు,సహజ వనరుల దోపిడీ,అరాచక కార్యక్రమాలుతో రాష్ట్ర ఆదాయానికి భారీగా గండి కొట్టారన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులు దారి మళ్లించి రాష్ట్ర భవిష్యత్తు ఆదాయాన్ని గణనీయంగా తగ్గించారని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల నిధులు సైతం దారి మళ్ళించి, ముఖ్యమైన ప్రాజెక్టులు సైతం గాలికి వదిలేసారు అన్నారు.ఎస్సీ,బీసీ కార్పొరేషన్ల నిధులు దారి మళ్ళించి వారి పురోభివృద్ధికి ఆటంకం తొలగించారన్నారు. ఉమ్మడి రాష్ట్ర సీఎంగా చంద్రబాబు నాయుడు హైదరాబాదును తీర్చి దిద్దిన తీరు వర్ణనాతీతంగా మంత్రి అభివర్ణించారు. అంతకుమించి ప్రస్తుతం ఊహకు అందని రీతిలో ఐదు కోట్ల ఆంధ్రుల కలల సౌధం,రాజధాని అమరావతి ని తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బడ్జెట్లో అన్నదాతకు అగ్ర తాంబూలం వేసి వ్యవసాయ రంగానికి ఊపిరి పోసారన్నారు. విద్య,వైద్య రంగాలకు భారీ కేటాయింపులు చేశారన్నారు.అలాగే పరిశ్రమలు,వాణిజ్య రంగానికి రూ.3,127 కోట్లు కేటాయించడం పట్ల మంత్రి సుభాష్ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు చెప్పారు.2024 -25 బడ్జెట్లో యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ అమలుకు భారీగా నిధులు కేటాయించడం పట్ల కూటమి ప్రభుత్వంపై ప్రజలకు అపారమైన నమ్మకం కలిగిందన్నారు. గ్రేట్ విజనరీ,అభివృద్ధి ప్రదాత సీఎం చంద్రబాబు మంత్రివర్గంలో తాను పనిచేయడం ఎంతో ఆత్మసంతృప్తి కలిగిస్తుందన్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్ గా తీర్చిదిద్ది పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు సిఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. బీసీల అభివృద్ధి, సంక్షేమానికి రూ.39 వేల కోట్లు కేటాయించి బీసీల పట్ల సీఎం కున్న ప్రేమను చాటి చెప్పారన్నారు. త్వరలోనే బీసీల రక్షణ చట్టం కూడా రూపుదిద్దుకుంటుందన్నారు. రాష్ట్రంలోని బిసి స్టడీ సర్కిల్స్ ఆధ్వర్యంలో డీఎస్సీ కు సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందించి వారికి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అవకాశం కల్పించారన్నారు.కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేలా సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు అమోఘమని మంత్రి సుభాష్ వ్యాఖ్యానించారు. రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనయే ధ్యేయంగా సాగుతున్న కృషిలో భాగంగా రూ. 65 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చిందని, టాటా స్టీల్ సంస్థ 1.4 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం కూడా శుభపరిణామం అన్నారు. ఇప్పటికే ఏపీలో సౌర, పవన విద్యుత్ రంగంలో 40వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు టాటా పవర్ ముందుకు రావటం పట్ల మంత్రి సుభాష్ ఆనందం వ్యక్తం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ రూపకల్పనలో సీఎం చంద్రబాబుతో కలిసి ముందుకు సాగుతామని, కూటమి ప్రభుత్వంపై ప్రజా దీవెనలు ఇలాగే నిరంతరం కొనసాగించాలని మంత్రి సుభాష్ ప్రజలను కోరారు.

## 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా అడుగులు

- జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నవంబర్ 12: రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత చదువులకు తొలిమెట్టు అయిన పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు పదవ తరగతి విద్యార్థుల 100% ఉత్తీర్ణత సాధించాలనే సంకల్పంతో రూపొందించిన వంద రోజులు కార్యాచరణ ప్రణాళికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యతోనే విద్యార్థుల చదువు ఆగిపోకూడదనే ఆలోచనతో వారి రేపటి భవితకు పాఠశాల విద్య నాంది కావాలని పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు తప్పిపోకూడదని ప్రత్యేక కార్యాచరణను ప్రతి ఏడాది చేపట్టడం జరుగుతోందన్నారు. పాఠశాలలో తరగతుల నిర్వహణ అనంతరం, సాయంత్రం వేళ విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నదనీ విద్యార్థులకు ఎప్పటికప్పుడు టెస్టులు నిర్వహించి, అధ్యయనంలో వెనకబడిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలలో పట్టు సాధించేలా పునశ్చరణ తరగతులు పటిష్టం గా నిర్వహించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు ఈ యేడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే ధ్యేయంగా పెట్టుకొని విద్యా శాఖ ప్రత్యేక ఫోకస్ పెట్టిందన్నారు. ప్రతి సంవత్సరం పెరుగుతున్న విద్యార్థులకు అనుగుణంగా ఫలితాలు ఉండేలా జిల్లా అధికార యంత్రాంగం కార్యాచరణ రూపకల్పన చేసిందన్నారు. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులను సన్నద్ధం చేసిందన్నారు. విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహిస్తున్నదనీ అధ్యయనంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి సారించి క్లిష్టమైన పాఠ్యాంశాలను తిరిగి అర్థమయ్యేలా బోధిస్తున్నదనీ, చాలా పాఠశాలల్లో ఇప్పటికే సిలబస్ను పూర్తి చేశారనీ ఈ నేపథ్యంలో ప్రత్యేక పరీక్షలు నిర్వహించి విద్యార్థుల్లో ఉన్న భయాందోళనను తొలగిస్తూ పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారన్నారు. ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులను ఉత్తీర్ణతకు కృషి చేయాలని డీఈవో షేక్ సలీం భాషకు సూచించారు. స్లిప్, ప్రీ ఫైనల్ టెస్టులు పూర్తయిన వెంటనే సమాధాన పత్రాలను దిద్ది ఇవ్వడం ద్వారా మరుసటి టెస్టు వెనుకబడిన విద్యార్థులను సన్నద్ధం చేసేలా సలహాలు, సూచనలు జారీ చేయాలన్నారు. దీని ద్వారా విద్యార్థుల్లోని లోటుపాట్లను ఉపాధ్యాయులు సవరించే అవకాశం ఏర్పడుతుందన్నారు. నూటికి నూరు శాతం ఉత్తీర్ణమి సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి కె సూర్య ప్రకాశం, బి హనుమంత రావు, తదితరులు పాల్గొన్నారు.


## నన్నయ యూనివర్సిటీలో విద్యా దినోత్సవం



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యా దినోత్సవ సందర్భంగా అధికవి నన్నయ యూనివర్సిటీ ఎమ్ ఎస్ ఎన్ చారిటీస్ కాకినాడ కళాశాలలో ముఖ్యఅతిథిగా హాజరై పీజీ విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించిన డాక్టర్ కాద వెంకట రమణ. విద్య అనేది మన జీవితంలో వెలకట్టలేని ఆస్తి,ఇది మన జ్ఞానాన్ని పెంచి,మనలో సద్గుణాలను పెంచుతుంది.మన అభిరుచులను, అభిప్రాయాలను మరియు ఆలోచనల శైలిని మలచడం ద్వారా వ్యక్తిత్వాన్ని నిర్మిస్తుంది. విద్య మనకు వివేకాన్ని అందించి,మనలో ఉన్న అజ్ఞానాన్ని తొలగిస్తుంది. కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా, జీవితంలో ఎలా ఉండాలో, ఎలా ఎదగాలో, సమాజానికి ఎలా సేవ చేయాలో కూడా నేర్పుతుంది.చదువుకున్న వ్యక్తి సమాజంలో బాధ్యతగల పాత్రను పోషించగలడని నమ్మకం ఉంది.విద్య వృత్తి జీవితంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది.విద్య వల్ల మనలోని నైపుణ్యాలు మెరుగు పడతాయి.ఇది మనకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించి, ఆర్థిక స్వావలంబనను సాధించేందుకు సహాయపడుతుంది. చదువుకున్నవారు సక్రమంగా ఆలోచించగలిగే సామర్థ్యాన్ని పెంచుకుని, సమాజాన్ని ఒక కొత్త దిశలో నడిపించగలరని నమ్మకం ఉంది. ఈ కారణంగా,విద్యను సాధించడానికి ప్రతిఒక్కరు ప్రయత్నించాలి.అని సత్య స్కాన్ అధినేత డాక్టర్ కాద వెంకటరమణ విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు.

## మట్టిలో మాణిక్యంలా వెల్లువిరిసిన శెట్టిబత్తుల సుభాష్

- సామాన్యుడు నుండి హై కోర్ట్ న్యాయ వాదిగా సుభాష్
- తండ్రి ప్రజా సేవకుడు, కుమారుడు న్యాయవాది
- హైకోర్ట్ న్యాయవాదిగా ప్రాక్టీస్ మొదలు పెట్టిన తులసిరావు కుమారుడు



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డా.బి.అర్.అంబెద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడిలంక గ్రామానికి చెందిన శెట్టిబత్తుల తులసిరావు, వెంటలక్ష్మి దంపతుల తనయుడు శెట్టిబత్తుల సుభాష్ చిన్నప్పటి నుండి అలాగే హైస్కూల్ స్థాయి నుండి విద్యలోనూ పలు క్రీడల్లోను చాలా ఏక్టివ్‌గా ఉంటూ ఉండే వాడు. ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా విభాగంలో చేర్మెన్ వై.డి.రామారావు ఆధ్వర్యంలో యూత్ రెడ్ క్రాస్ సీనియర్ వాలంటరీ ఆఫీసర్‌గా ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లా రెడ్ క్రాస్ వాలంట్రీ కాంటోన్మెంట్ ఆపిసర్‌గా కోవిడ్ సమయంలో పలుచోట్ల సేవలు అందించి మాజీ ఎంపీ చింతా అనురాధ మరియు కొందరు స్థానికులు ఆర్థిక సహకారంతో కోవిడ్ సమయంలో పేదలకు భోజనం సదుపాయం రెడ్ క్రాస్ ద్వారా అందించడం జరిగింది. రెడ్‌క్రాస్ నుండి మొక్కలు నాటటం రక్తదానం చెయ్యటం పై అవగాహన కార్యక్రమాలు చెయ్యడం, గతంలో పలు చోట్ల నుండి, నేటి విజయవాడ ముంపు ప్రాంతంలో సహాయక కార్యక్రమాలు చెయ్యడంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్‌క్రాస్ 100 ఇయర్స్ సెలబ్రేషన్స్ ప్రోగ్రాం ద్వారా స్టేట్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ గవర్నర్ విశ్వ భూషణ్ హరీ చందన్ ఆధ్వర్యంలో విజయవాడ ఎస్.ఎస్.కన్వీన్షన్ హాల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ నుండి పదమూడు జిల్లాలు సుభాష్ నాయకత్వంలో సైకిల్ ర్యాలీ ద్వారా 750. కిలోమీటర్లు విజయవంతం చెయ్యడం జరిగింది. ఈ విషయం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ద్వారా ప్రశంసలు అందుకోవటం జరిగింది. కృష్ణ జిల్లా కలెక్టర్ నుండి ప్రశంసలు అందుకోవటంతో పాటు బ్లెడ్ క్యాంప్‌లు ద్వారా సేవా కార్యక్రమలు చెయ్యటం చేసేవాడు. విశాఖపట్నం డా.బి.అర్ అంబెడ్కర్ యూనివర్సిటీ ద్వారా ఎల్.ఎల్.బి. న్యాయం శాస్త్రం పూర్తి చేసి పట్టా అందుకోవటం జరిగింది. అంతే కాకుండా రాజమండ్రి మార్సల్ హార్ట్స్ కుంగ్‌ఫూ రాజు మాస్టర్ శిక్షణలో నైపుణ్యం పొంది సిల్వర్ మెడల్ మరియు పోర్త్ నేసనల్ అనకాపల్లి రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జాతీయ స్థాయి పోటీల్లో మొదటి స్థానం గోల్డ్ మెడల్ కైవసం చేసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో ప్రశంశలు పలు మార్లు పొంది పలు సందర్భల్లో డి.సి.పి మోకా సత్తిబాబు మరియు సి.ఐ.కే. విజయ బాబు, అప్పటి ఎస్పైలు ప్రశాంత్ కుమార్ చిరంజీవి. అభినందనలు తెలియజేసారు. నేడు రాష్ట్ర హైకోర్టు నుండి న్యాయవాదిగ ప్రాక్టీస్ చెయ్యడం పట్ల పలువురు గ్రామస్తులు నాయకులు సాధనాల వెంకటరావు వై.సత్యనారాయణ, జీత్తుక సత్యనారాయణ, పొలమురి రెడ్డి, మోహన్, కటయ్య. అభినందనలు తెలియజేసారు.

## అసమానతలు లేని సమాజం కోసం అమరుల స్ఫూర్తితో పోరాడాలి

- ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీకట్ల వెంకటేశ్వరరావు

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** కే.గంగవరం:- భూమికోసం,భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరులను స్మరించుకుంటూ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గంగవరం గ్రామం శెట్టిబలిజ కళ్యాణ మండపంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు.సభలో ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకట్ల వెంకటేశ్వరరావు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు మాట్లాడుతూ సమాజంలో దోపిడీ, పీడన,వివక్షత, అంటరానితనం వంటి సమస్యలు రూపుమాపాలని, అసమానతలు లేని సమ సమాజం కోసం విప్లవోద్యమంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయం గా అర్పించారని కొనియాడారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా,కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు వలన పేదోడు మరింత పేదోడుగాను, ధనవంతుడు మరింత ధనవంతులు గాను అవుతున్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాల వలన స్వదేశీ,విదేశీ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచుపెడుతున్నారని, నిరుద్యోగ శాతం పెరిగిపోయిందని విమర్శించారు.ప్రజల కోసం పోరాడుతున్న ప్రగతిశీల శక్తులపై, అభ్యుదయవాదులపై, తప్పుడు కేసులు పెట్టి నిర్బంధిస్తున్నారని ఆరోపించారు.పేదల పక్షాన గొంతు విప్పిన ప్రొఫెసర్ సాయిబాబాను అన్యాయంగా పదేళ్లు జైల్లో పెట్టి నిర్బంధించారని గుర్తు చేశారు.ఆదివాసి హక్కుల కోసం,అడవి,అటవీ ఉత్పత్తుల పరిరక్షణకై ఉద్యమిస్తున్న వారిని బూటకపు ఎన్కౌంటర్లతో చంపుతున్నారన్నారు.ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.దోపిడీ,పీడన, అసమానతలకు వ్యతిరేకంగా,సమ సమాజం కోసం పోరాడడమే అమరులకు మనం ఇచ్చే నిజమైన నివాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చింత రాజారెడ్డి గంగవరం మండల రైతు కూలీ సంఘం నాయకులు రావి భాను,కె.పనస రామన్న, చిర్రా సుగుణ,లక్ష్మి,కాశీ లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



సంగమేశ్వరాలయంలో కార్తీకమాస ఏకాదశి సందర్భంగా

## 18 నదుల జలాలతో కలశారాధన కార్యక్రమం



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలోని సంగమేశ్వరాలయంలో 18 నదుల నుంచి తీసుకు వచ్చిన జలాలతో కలశారాధన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా భక్తులు కలశాలతో జలాలను గ్రామంలో డప్పుల వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకొని వచ్చి స్వామివారికి అభిషేక కార్యక్రమం చేసినారు. ఈ కార్యక్రమంలోఆలయ అర్చకులు, ఆలయ కమిటీ మెంబర్లు, మహిళా భక్తులు, పాల్గొన్నారు. ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ మాట్లాడుతూ ఈ జలాలను ఆలయ కమిటీ మెంబర్లు సహాయ సహకారంతో తెప్పించినామని తెలిపినారు.

## మానసికోల్లాసానికి క్రీడలు అవసరం



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్:** క్రీడలు విద్యార్థుల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ నెల14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఆటల పోటీలను పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ వరప్రసాద్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ హైస్కూల్ విద్య భవిష్యత్తుకు కీలకమైందని లక్ష్యాలు సాధించాలంటే మానసిక ఉల్లాసం, స్థైర్యం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఏ రమేష్‌తో పాటు ఉపాధ్యాయులు స్వాతి, నాగరాజు, సుజాత, సుబ్బయ్య, రాజు, రత్తయ్య, భద్రయ్య శ్రీనివాస్, ప్రసాద్, జయ, మహాలక్ష్మి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.


విశ్వంవాయిస్ — అవినీతిపై- అక్షరసమరం... — తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ జిల్లా ఎడిషన్

బుధవారం 13/నవంబర్/2024

www.viswamvoice.com




## ద్వాదశి జ్యోతిర్లింగాల విగ్రహాలకు హోమం కార్యక్రమం



**ఏలేశ్వరం. విశ్వం వాయిస్ న్యూస్.** మండలంలోని లింగంపర్తి గ్రామంలో శ్రీ పార్వతీ భోగేశ్వర స్వామి వారి ఆలయంలో ద్వాదశి జ్యోతిర్లింగాల విగ్రహాలకు అభిషేకం,ప్రత్యేక పూజలు, హోమాలు తదితర కార్యక్రమాలను వివేకానంద స్వామి సేవాసమితి సభ్యులు,విశ్వహిందూ పరిషత్ సభ్యులు సంయుక్తంగా అర్చకులు ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు, హోమంలో పాల్గొని పూజా తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల కనకారావు మాట్లాడుతూ కార్తీక మాసంలో సాంబశివుని ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా గత జన్మలో చేసిన పాపాలు నశించిపోయి అత్యంత పుణ్యఫలం లభిస్తుందని ఆయన అన్నారు.ప్రత్తిపాడు నియోజవర్గంలో వివిధ గ్రామాల్లో అనేక దైవ కార్యక్రమాల నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా లింగంపర్తి గ్రామంలో బుధవారం ద్వాదశి జ్యోతిర్లింగాల ప్రతిష్టను అత్యంత వైభవంగా గ్రామ ప్రజల సహకారంతో నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి విశ్వ హిందూ పరిషత్ సభ్యులు వివేకానంద సేవా సమితి సభ్యులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంతం పద్మనాభం, విశ్వహిందూ పరిషత్ సభ్యులు కటకం కిరీటి, పాబోలు దేవి, బుగతా సుగుణ, మల్లేశ్వరి, ఇందిరా, గిరిజ, వివేకానంద సేవా సమితి కార్యవర్గ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయ సమస్యల పరిష్కారానికి జనసేన సై ...!

### తనవంతు సహకరిస్తానన్న తమ్మయ్యబాబు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అనునిత్యం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సమాచార వారధిగా ఉంటూ పరస్పరం సమాచారాన్ని బట్వాడా చేస్తూ సమాజానికి ఇతోధికంగా సేవలను అందిస్తున్న నిత్య శ్రామికులైన పాత్రికేయుల సమస్యలను పరిష్కరించడానికి జనసేన పార్టీ తన వంతు కృషి చేస్తుందని వరుపుల తమ్మయ్యబాబు హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ బాధ్యులుగా పార్టీకి, ప్రజలకూ సేవలను అందిస్తున్న ఆయన్ని ఏలేశ్వరం మండలం లింగంపర్తిలోని ఆయన పార్టీ కార్యాలయంలో ఆయన్ని "ది శంఖవరం ప్రెస్ క్లబ్" పాత్రికేయుల బృందం మంగళవారం ఉదయం మర్యాద పూర్వకంగా కలిశారు. దాదాపు దశాబ్ద కాలం తర్వాత గడచిన అక్టోబర్ నెలలో ఆదివారం 20 తేదీన గొంధి కొత్తపల్లిలో పునర్నిర్మాణం జరిగింది. ప్రెస్ క్లబ్ తన తొలి ప్రాధాన్య కార్యాచరణలో భాగంగా నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలను అందరినీ మర్యాద పూర్వకంగా కలుసుకుని పాత్రికేయుల సమస్యలను వారి వద్ద ప్రస్తావించి, చర్చించి, సమస్యల పరిష్కారానికి వారి వంతు సహకారాన్ని కోరుతూ, వారి మద్దతును పొందేందుకు ప్రెస్ క్లబ్ నడుం బిగించింది. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు నేతలను ప్రెస్ క్లబ్ తాజాగా తమ్మయ్యబాబును కూడా బృందం కలిసింది. మర్యాదపూర్వకంగా సాదరంగా స్వాగతం పలికిన తమ్మయ్యబాబుకు ఈ పాత్రికేయులు అందరూ చిరపరిచితులే అయినప్పటికీ మరోమారు ప్రెస్ క్లబ్ పాలకవర్గం, సభ్యుల పేరుపేరునా పరిచయం, సుఖాసీనులు అయ్యాక పాత్రికేయుల విజ్ఞప్తులను తమ్మయ్యబాబు సావధానంగా విన్నారు. నియోజకవర్గంలోని ప్రత్తిపాడు, ఏలేశ్వరం, రౌతులపూడి మూడు మండలాల పాత్రికేయులకూ ప్రభుత్వం ఇండ్ల స్థలాలను ఇచ్చినప్పటికీ ఒక్క శంఖవరం మండలం పాత్రికేయులకు ఇవ్వక పోవడంతో తొలి తరం పాత్రికేయుల నుంచి ఇప్పటి పాత్రికేయుల వరకూ అందరూ నష్టపోతున్నామని వివరించి ఇండ్ల స్థలాలను ఇప్పించేందుకు, ప్రైవేటు విద్యా సంస్థల్లో కేవలం ప్రభుత్వం గుర్తించిన (అక్రిడిటెడ్) పాత్రికేయుల పిల్లలకు మాత్రమే వర్తింప చేస్తున్న 50 శాతం రుసుము రాయితీ సౌకర్యాన్ని ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్నదని, దీనిని సవరిస్తూ అక్రిడిటేషనుతో నిమిత్తం లేకుండా వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలు అందరికీ 50 శాతం రాయితీ వర్తించేలా వెసులుబాటును కల్పించేందుకు అధికార ఎన్.డి.ఎ. పార్టీల భాగస్వామిగా జనసేన పార్టీ కూడా మా పాత్రికేయుల పక్షాన కృషి చేయాలని కోరారు. బదులుగా తమ్మయ్యబాబు మాట్లాడుతూ... ప్రస్తుత కాలపు సమాజంలో పాత్రికేయుల సంఖ్య బాగా పెరిగి పోయిందని అన్నారు. యూట్యూబ్ వార్తా ఛానెల్స్ సంఖ్య బాగా పెరుగుతోందని పేర్కొన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఫోనును వాడడం తెలిసిన ప్రతీ ఒక్కరూ తానో యూట్యూబరుగా అవతరిస్తూ ఉన్నారనీ సద్విమర్శ చేసారు. అందువల్ల ప్రధాన వార్తా స్రవంతి అసలు పాత్రికేయులు ఎవరో, కొసరు విలేకర్లు ఎవరో తెలుసు కోవడం కష్టంగా మారుతోందని, అందువల్లనే నిజ పాత్రికేయుల సమస్యలను పరిష్కరించడం కష్టం అవుతోందని ఆయన స్వీయ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమ్మయ్యబాబు వెంట జిల్లా జనసేన కార్యదర్శి నల్లల రామకృష్ణ ఉన్నారు. వీరిని కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు జక్కల నాగసత్యనారాయణ, అధ్యక్షుడు కేళంగి హరినాథ్, ఉపాధ్యక్షులు బత్తిన తాతాజీ, కార్యదర్శి గుండ్ర శివగణేష్, సహాయ కార్యదర్శి రేలంగి దొరబాబు, కోశాధికారిగా గొర్లి నాగేశ్వరరావు, సలహాదారు బోట్ల లోవరాజు, క్లబ్ సభ్యులు పులి రాధాకృష్ణ, దాసరి శ్రీనివాసరావు, నెల్లిపూడి కృష్ణ, కోలా చంద్రరావు, నక్కా గంగా నాగేశ్వరరావు, ఉరుకుట్టి వెంకటరమణ, నక్కా శ్రీనివాసరావు, బైరా రామారావు, సకిరెడ్డి గోవింద్, గునపర్తి అపురూప్, పర్వత రామకృష్ణ ఉన్నారు.


## ఉల్లాస్ అడల్ట్ ఎడ్యుకేషన్ (వయోజన విద్య) శిక్షణ అవగాహన ప్రోగ్రాం

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉల్లాస్ అడల్ట్ ఎడ్యుకేషన్(వయోజన విద్య) అవగాహన ప్రోగ్రాం




లో భాగంగా గ్రామ సమాఖ్య కార్యదర్శి మరియు స్వచ్ఛంద ఉపాధ్యాయులు (40 మంది వాలంటరీ టీచర్స్) లకు శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ 40 మంది వాలంటీర్ టీచర్లు సుమారు 400 మందికి విద్యాభ్యాసం జరుగుతుంది. వారికి ఎలా విద్య ను బోధించాలి అనే దానిపై విద్య వాలంటీర్లకు అవగాహన సదస్సు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీడీవో కె.ఆర్ విజయ,వివో ఆర్ డి రాంప్రసాద్,ఏపీఎం కే శ్యాంబాబు, సీడీపీఓ నాగలక్ష్మి, హాజరు అవడం జరిగింది.

## చింతూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌గా చల్లరావు



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా చల్లరావ్ ఈరోజు భాద్యతలు తీసుకున్నారు ఈయన విజయవాడలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పని చేసి పదోన్నతిపై చింతూరుకు వచ్చారు.

రైత్వారీ భూముల రీసర్వే

## తప్పుల సవరణకు ఇదే సువర్ణావకాశం

**- రైత్వారీ భూసమస్యల పరిష్కారానికి ఆర్జీలివ్వండి... - శంఖవరం మండల ఉపతాహసిల్దార్ కిరణ్ - కత్తిపూడి రెవిన్యూ గ్రామ సభలో 45 ఆర్జీలు**




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 2019-2024 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రైత్వారీ సాగు భూముల రీ సర్వే ప్రక్రియలో జరిగిన తప్పులు, పొరపాట్లను సవరించడానికి ప్రస్తుత ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవిన్యూ గ్రామ సభలు ఒక చక్కటి సువర్ణావకాశం అని శంఖవరం మండల ఉప తాహసిల్దార్ కిరణ్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంంఖవరం మండలం కత్తిపూడి పంచాయతీ కార్యాలయం వద్ద గ్రేడ్ 1 కార్యదర్శి యాళ్ళ భవానీ శంకరుడు అధ్యక్షతన మంగళవారం ఉదయం రెవిన్యూ గ్రామ సభను నిర్వహించారు. సభ ఆరంభంలో గ్రామ రైతులను ఉద్దేశించి ఉపతాహసిల్దార్ ప్రసంగించారు. గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే విధానంలో కొందరు రైతుల పేర్లు మారిపోయాయి. మరి కొందరు రైతులు భూముల వివరాలు మారిపోయాయి. భూ వివరాల నమోదులోనూ... ఇలా చాలా తప్పులు జరిగాయి. ఐతే ఈ రైత్వారీ భూ సమస్యలను అన్నింటినీ ప్రస్తుతం ప్రభుత్వం గుర్తించింది. ఆయా సమస్యలను పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం ఈ రెవిన్యూ గ్రామ సభలను నిర్వహిస్తోంది. రైతులు తమ భూ వివరాల తప్పులను నివారించు కోవడానికి ఇదే సరియైన సువర్ణ అవకాశం. అందువల్ల అవసరం ఉన్న ప్రతీ రైతూ కూడా తప్పనిసరిగా ఈ రెవిన్యూ గ్రామ సభల్లో అర్జీలు ఇవ్వండి. ఈ రెవిన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రభుత్వం లక్ష్యం విజయవంతం అయ్యేందుకు సహకరించండని ఉప తాహసిల్దార్ కిరణ్ రైతులను కోరారు. మండల గ్రీవెన్సులో అర్జీల్ని సమర్పించుకుంటున్నారనీ, అటువంటి సమస్యలను అన్నింటినీ పరిష్కరించు కోడానికి ఈ రెవిన్యూ గ్రామ సభలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది అన్నారు. గతంలో గాని, భూముల రీ సర్వే తర్వాత గానీ భూమి సమస్యలు ఏర్పడి ఉండి ఉంటే వాటిని ఈ గ్రామ సభల్లో ఫిర్యాదుదారులు దరఖాస్తుల రూపంలో తమ దృష్టికి తీసుకు వస్తే... వాటిని స్వీకరిస్తామని ఆయన తెలిపారు. మండలం మొత్తం మీద వచ్చిన సమస్యలు అన్నింటికీ ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రైతులు ఏవిధమైన ఇబ్బందులు పడకుండా ఉండేలా, ఆ విధమైన మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వం మీ ముందుకు వచ్చిందని ఉప తాహసిల్దార్ వివరిం చారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయరు దాలిరాజు, కత్తిపూడి వీఆర్వో కోగూరి అన్న బాబు, సీతయ్యమ్మపేట వీఆర్వో శేఖర్, కత్తిపూడి వీఆర్ఏ. ఎద్దు సోమయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బిర్సా ముండ జయంతి ఉత్సవాలను

## విజయవంతం చేయాలని విస్తృత ప్రచారం

**ఆదివాసి సంక్షేమ పరిషత్**



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ చింతూరు మండలం చదలవాడ పంచాయతీలో తులసిపాక గ్రామంలో నవంబర్ 15న జరిగే బిర్సా ముండా జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం ఆటో లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం చిన వీరభద్రం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బిర్సా ముండ జయంతి ఉత్సవాలను ప్రతి గ్రామ గ్రామాన నిర్వహించాలని ప్రభుత్వాని కోరారు. అదే రోజు నిర్వహించ తలపెట్టిన కోయ పూర్వం గ్రామ పెద్దల సదస్సు కొరకు చదలవాడ కొత్తపల్లి గూడూరు మోతుగూడెం తదితర గ్రామపంచాయతీలో గ్రామ పెద్దలను ఈ సదస్సుకు వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలానే ఐదో షెడ్యూల్ లోనీ గ్రామాలకు ప్రత్యేకమైన పరిపాలన వ్యవస్థ ఉందని ఆ వ్యవస్థను పరిరక్షించే గ్రామ పెద్దలకు పూజారులకు గౌరవ వేతనం రూ.10వేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఐదో షెడ్యూల్ ప్రాంతాలలో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పన కోసం ప్రత్యేకమైన "ఉద్యోగ నియామక చట్టాన్ని " తీసుకురావాలన్నారు. డిపార్టెంట్లోనూ స్థానిక ఆదివాసి నిరుద్యోగులతోనే ఉపాధి కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలానే 1/70 చట్టం ,పీసా చట్టం అమలు జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంజా శ్రీను, పోడియం లక్ష్మణరావు, సోడి రాఘవయ్య,కారం శంకురమ్మ, నూప నరేంద్ర, కట్టం రామకృష్ణ, బొడ్డు బలరాం, పూనెం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గొంతిన సురేష్ ఆధ్వర్యంలో

## జర్నలిస్టులకు పోస్టల్ ఇన్సూరెన్స్ పాలసీలు

**- 65 మంది ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్ పాలసీలు**






**ఏలేశ్వరం. విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,లంపకలోవ సొసైటీ మాజీ అధ్యక్షుడు గొంతిన సురేష్ పోస్టు ఆఫీస్ నందు లభించే బజాజ్ యాక్సిడెంటల్ హెల్త్ ఇన్సూరెన్స్ కు రుసుము చెల్లించి జర్నలిస్టుల పట్ల తన ఔదార్యాన్ని చాటుకున్నారు. సుమారు 65 మంది జర్నలిస్టులకు గొంతిన సురేష్ ఇన్సూరెన్స్ రుసుము చెల్లించారు. ఈ సందర్భంగా గొంతిన సురేష్ మాట్లాడుతూ ప్రజల యొక్క సమస్యలని లేవనెత్తి పరిష్కారం చేసే దిశగా కృషి చేస్తూ, నిత్యం ఎంతో ఒత్తిడి జీవితం అనుభవించి ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, ప్రజా సమస్యలను,పాలకుల తప్పులను ఎత్తి చూపి సమాజ అభ్యుదయానికి జర్నలిస్టులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. జర్నలిస్టులకు తన వంతుగా ప్రమాద సమయంలో వారి కుటుంబాలకు భరోసా కల్పించేలా పోస్టల్ ఇన్సూరెన్స్ అందించేందుకు నిర్ణయం తీసుకున్నానని ఆయన తెలిపారు. జర్నలిస్టులకు పోస్టల్ అకౌంట్‌తో పాటు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించిన గొంతిన సురేష్ కి ప్రత్తిపాడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ఘన సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పోస్టల్ సిబ్బంది పోస్టల్ ఇన్సూరెన్స్ యొక్క ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు గంటా మహాలక్ష్మి రావు (చంటిబాబు),మండల టిడిపి పార్టీ అమరాది వెంకటరావు,సీనియర్ నాయకులు యాళ్ల జగదీష్, కొమ్ముల కన్నబాబు,పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపు బురగుంట చేర్వు వద్ద..

## శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్దన అగస్త్యేశ్వరస్వామి వారి తెప్పోత్సవం



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేటలో ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన అగస్త్యేశ్వరస్వామి వారి కార్తీక మాస కోటి దీపోత్సవం తెప్పోత్సవాలు బుదవారం నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది కార్తీక మాసంలో పట్టణంలోని ఒక్కో చేర్వులో ఈ ఉత్సవాలు నిర్వహించడం రివాజు. వంతుల వారీగా ఒక్కో చేరవులో ఒకో ఏడాది ఈ మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది స్థానిక వైఎస్ అర్ పార్క్ (బూరుగుంట చేర్వు)లో ఈ వేడుకలు రంగరంగవైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేకంగా స్వామి వారి తెప్పోత్సవంకు హంస వాహనాన్ని రూపొందించారు. స్థానిక శ్రీ సీతారామ క్షేత్రం నిర్వాహకులుమల్లిపూడి గణేష్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. బుదవారం రాత్రి 7.26కు స్వామి వారిని రథం ఆలయం నుండి గ్రామోత్సవంగా చేర్వు వద్దకు తీసుకొని వస్తారు. భక్తులు తరలి వచ్చి ఈ కోటి దీపారాధన మహోత్సవం తెప్పోత్సవంలో పాల్గొననున్నారు.

## అంబులెన్సులో ప్రసవం, అభినందనలు వెల్లువ

**రాజోలు నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** సఖినేటిపల్లి మండలం అప్పనరామునిలంక గ్రామం నుండి శనివారం తెల్లవారుజామున కృపా మహాలక్ష్మి (21) అనే మహిళకి మొదటి కాన్పు పురుటి నొప్పులు మొదలై ఆసుపత్రికి తరలించడానికి ఆమె బంధువులు 108 అంబులెన్సుకి ఫోన్ చేసారు. హుటాహుటిన చేరుకున్న 108 సిబ్బంది హాస్పిటల్‌కి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు అధికమవడంతో ఈ ఎమ్ టీ రాపాక స్పందన పరీక్ష చేయగా డెలివరీ అయ్యే అవకాశం ఉందని అప్రమత్తమై చాకచక్యంగా డెలివరీ చేసారు ఆ తల్లి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది.

తల్లి, బిడ్డా క్షేమంగా ఉన్నారని మెరుగైన వైద్యం కోసం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాము అని 108 సిబ్బంది ఈ ఎమ్ టీ స్పందన, నాగేష్ తెలిపారు.



# శివనామస్మరణతో పులకించిన రాజమహేంద్రి

**కార్తిక సోమవారం నాడు పవిత్ర గోదావరిలో పుణ్య స్నానాలు - భక్తజనంతో కిటకిటలాడిన శివాలయాలు**

- ఫోటోలు: కే.టీ.వీ రామకృష్ణ





# జియోన్ అంధుల వికలాంగుల అనాధశ్రమానికి నిత్యవసర వస్తువుల పంపిణీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం లోని జియోన్ అంధుల వికలాంగుల అనాధాశ్రమానికి 10,000 వేలరూపాయల నిత్యవసర వస్తువుల పంపిణీ. చిడిపి గ్రామంలోని ఎంపీయుపి స్కూల్ టీచర్ మోహన్ వారి కుమార్తె ఇషా సిస్టర్ పుట్టినరోజు సంధర్భంగా వారి కుటుంబ సభ్యులు అనాధాశ్రమానికి నిత్యవసర వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధులు ప్రత్తిపాటి అబెద్నెగో, ప్రభాస్,ఇషా సిస్టర్,సోనిస్ లు పాల్గొన్నారు.



### రెండో విడత నామినేటెడ్ పదవులలో

# మైనారిటీలకు దక్కని చోటు

**- ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ నిజాం**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
గత వైసీపీ ప్రభుత్వం హయాంలో అప్పటి సీఎం జగన్ టాప్ 10 కార్పొరేషన్ల లో ఇద్దరు ముస్లింలకు చోటు కల్గించారు. ఏపిఎండిసి, వేర్ హౌసింగ్ లాంటి కార్పొరేషన్ లకు చైర్మన్లుగా నియమించిన ఘనత వైసీపీ ప్రభుత్వం మరియు మాజీ సీఎం జగన్ కే దక్కుతుంది అని అన్నారు.ఇదే కాక ఏపీ ఆయిల్ ఫెడరేషన్ కార్పొరేషన్, ఏపీ అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్, ఏపీ స్టేట్ టైలర్ ఫెడరేషన్ కార్పొరేషన్ ఇది కూడా ముస్లిం మైనారిటీ లకు కేటాయించరు. మరియు మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పరిధిలో హజ్ కమిటీ, వక్ఫ్ బోర్డు, ఉర్దూ అకాడమీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లతో పాటు నూర్ బాషా దూదేకుల ముస్లిం కార్పొరేషన్, షేక్ కార్పొరేషన్ ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్, ముస్లింలను చైర్మన్ లుగా నియమించారు. అలాగే 3 మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారులకు కాబినెట్ హొదా కల్పించారు.అంతే కాకుండా హజ్ కమిటీ,వక్ఫ్ బోర్డు, మైనారిటీ కమిషన్ చైర్మన్ లకు కాబినెట్ హొదా కల్పించారు. ముస్లిం, దూదేకుల ముస్లిం లను 13 కార్పొరేషన్ చైర్మన్లుగా, 6 కార్పొరేషన్ లకు కాబినెట్ హొదా కల్పించి ఘనత వైసీపీ ప్రభుత్వం మరియు మాజీ సీఎం జగన్ కే దక్కుతుంది అన్నారు. అలాగే నేడు కూటమి ప్రభుత్వం లో భాగస్వామ్యం కల్గిన జనసేన 13 కార్పొరేషన్ చైర్మన్ పదవులు దక్కించుకొగా ఒక్కటీ కూడా ముస్లిం మైనారిటీ లకు కేటాయించని పవన్ కళ్యాణ్ కు మైనారిటీ ల పట్ల చిత్తశుద్ధి లేదని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్. నిజాం అన్నారు.

### ఎలక్ట్రికల్ వర్కర్స్ కేంద్ర,రాష్ట ప్రభుత్వాల పథకాలను

# సద్వినియోగం చేసుకోవాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూ నియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం రాజ మహేంద్రవరం స్థానిక కుమారి థియేటర్ వద్ద గల ఈస్ట్రన్ పవర్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నందు ఎలక్ట్రికల్ సోదరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డి.ఈ సౌజన్య, వెంకటరమణ, ఈసీఎల్ బ్రహ్మానాయుడు మాట్లా డుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ప్రవేశపెట్టిన ఊర్జావీర్ పథకం గురించి నమోదు,అవగాహన ప్రక్రియ మాట్లా డారు. ఈ సందర్భంగా డి.ఈ మాట్లా డుతూ ప్రతి ఎలక్ట్రికల్ సోదరులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే రాష్ట్రంలోని ప్రతి ఎలక్ట్రికల్ యూనియన్లలలో నాయకులు ఈ పథకంలో ఎలా చేరాలిఅని సలహా ఇవ్వడం జరిగింది. తద్వారా ప్రతి ఎలక్ట్రిషన్ నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచు న్నామని తెలిపారు. వెంకటరమణ మాట్లాడుతూ దీనికి సంబంధించి మీ యొక్క ఆధార్ కార్డు,మీ బ్యాంక్ ఎకౌంటు, పాన్ కార్డు తీసుకొని యూనియన్ వారిని సంప్ర దించవలెనని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక యాప్ తీసుకొచ్చి ఇందులో భాగంగా కొన్ని ఎలక్ట్రికల్ పరికరాలను వినియోగదారులకు అత్యంత సులభంగా ఇచ్చుటకుగాను మీ ద్వారా అందుబాటులో తీసుకురావడం జరుగుచున్నది, ప్రతి ఒక్కరూ దీన్ని వినియోగించు కోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎలక్ట్రికల్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ కాశీ,గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ బొజ్జ రామకృష్ణ,గౌరవ సలహాదారులు కాకి రవిబాబు, జాయింట్ సెక్రెటరీ కొండబాబు, కోశాధికారి సుదర్శన్ షణ్ముఖం,కమిటీ మెంబర్లు ఎలక్ట్రికల్ సోదరులు పాల్గొన్నారు.

### పోస్ట్ అఫీస్ లో ప్రతిఒక్కరూ

# ఎన్.పి.సి.ఐ లింకు చేయించు కోవాలి



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ప్రజలందరూ మీ దగ్గరలోని పోస్ట్ అఫీస్ కు ఆధార్ కార్డు తీసుకొని వెళ్లి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్.పి.సి.ఐ)లింక్ చేయించు కోవాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లంశేఖర్,దేవారం పోస్ట్ మాస్టర్ సూర్యనారాయణ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెల్లం శేఖర్, పోస్ట్ మాస్టర్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్ మరియు పోస్టల్ అకౌంట్ కలిగిన ప్రజలందరూ తప్పని సరిగా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్.పి.సి.ఐ) లింక్ చేయించు కోవాలని ప్రజల కు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్ లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు లబ్ధిదారుల ఖాతాలో నేరుగా జమా అయ్యే oదుకు ఎన్.పి.సి.ఐ మ్యాపింగ్ చేయించు కోవాల న్నారు. చాలా మందికి ఎన్.పి.సి.ఐ మ్యాపింగ్ పూర్తి అవ్వక మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసిన డబ్బులు, సబ్సిడీ డబ్బులు జమ కావటంలే దన్నారు. కావున ప్రజలందరూ తప్పని సరిగా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎన్.పి.సి.ఐ చేయించు కావాలన్నారు. అలాగే అస్సలు అకౌంట్ లేని వారు పోస్టల్ అకౌంట్ ఓపెన్ చేసు కోవాలని విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాలకు మీ దగ్గరలోని పోస్ట్ అఫీస్ ను సంప్రదించాలన్నారు.

# న్యూమోనియాను నివారిద్దాం

**- పల్మనాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
న్యుమోనియా పై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉందామని ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రకాశం నగర్ జూపిటర్ హాస్పిటల్ ఆవరణలో ప్రపంచ న్యుమోనియా దినోత్సవం పురస్కరించుకుని కమ్యూనిటీ పారామెడిక్స్ & ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) తూర్పు గోదావరి జిల్లా ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ న్యుమోనియా అనేది ఊపిరితిత్తులకు వచ్చే ఒక అంటువ్యాధని, మన ఊపిరితిత్తులలో అల్వియోలీ అనే చిన్న చిన్న గదులుంటాయి. మనం గాలి పీల్చుకొన్నపుడు ఈ గదులలో గాలి నిండు తుందని అయితే నిమోనియా వచ్చిన వ్యక్తిలో మాత్రం ఈ గదులలో గాలి బదులు వైరస్ తో నిండిన ద్రవ పదార్థం చేరడం వలన మనం గాలి పీల్చుకోవడం కష్టమ వడమే కాకుండా తీసుకొనే ఆక్సిజన్ మోతాదు తగ్గిపోతుందని. అంతే గాకుండా ఈ వ్యాధి కాం ˇఐంగా గాలి గదులలో వాపు ఏర్పడి ఊపిరి ఆడకపోవడం, దగ్గు, జ్వరం, ఊపిరితిత్తులలో నొప్పి, చలి, అలసట లాంటివి వస్తాయని అన్నారు. పిల్లలకు చిన్నతనంలో ఇచ్చే బీసీజీ, పెర్టుసస్‌లతో పాటు నిమోకోకల్ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల చిన్నారుల్లో దీన్ని నివారించ వచ్చని అన్నారు. అనంతరం ఫస్ట్ ఎయిడ్ ట్రైనర్ చిన్ని సత్యనారాయణ ప్రధమ చికిత్స పై శిక్షణ,బేసిక్ లైఫ్ సపోర్ట్ లో సీపీఆర్ శిక్షణ గురించి వివరించారు,వైద్యులు డాక్టర్ కర్రి లావణ్య, డాక్టర్ ఎమ్ దుర్గాప్రసాద్ లు నూతన వైద్య విధానాలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ పీఎంపీ లు ప్రతి ఒక్కరూ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ పొందడం ఎంతో అవసరం అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పీ దేవానందం, రాజమండ్రి శాఖ అధ్యక్షులు రహమాన్ ఖాన్, కార్యదర్శి మట్టా రమేష్, కోశాధికారి యు ప్రసాద్ బాబు,జూపిటర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ లెక్కల ఈశ్వర్, మేనేజర్ కేతా జ్యోతి స్వరూప్ లతో పాటు సభ్యులు హాజ రయ్యారు. అనంతరం వైద్యులను సభ్యులు ఘనంగా సత్కరించారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన 16 మందిని కోర్టులో హాజరు

- 1,60,000/- వేల రూపాయల జరిమానా విధించిన కోర్టు
- ఇప్పటి 318 మందిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు
- మద్యం సేవించి వాహనాలు నడిపిన, ఓపెన్ డ్రింకింగ్ చేసిన చట్ట ప్రకారం చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ వర్క్ మరియు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు జిల్లా అంతట డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ బుక్ చేసిన జిల్లా పోలీసు వారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో మద్యం సేవించి వాహనం నడిపిన 16 మందిని కోర్టులో హాజరు పరిచాము,16 మందిలో ఒక్కొక్కరికి 10,000 చొప్పున, మొత్తం 1,60,000/- వేల రూపాయల చొప్పున కోర్టు జరిమానా విధించింది, జిల్లా లో ఇప్పటి వరకు 318 మందిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేయడం జరిగింది,ప్రజలకు విజ్ఞప్తి..మద్యం సేవించి వాహనాలు నడిపిన, ఓపెన్ డ్రింకింగ్ చేసిన చట్ట ప్రకారం చర్యలు తప్పవు తీసుకుంటాము, ప్రతిరోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ చేసిన వారిపై కేసులు పెడతామని, అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, వారిని గౌరవ కోర్టు ముందు హాజరు పరుస్తామని తెలిపారు.

### నాడు- నేడు పనులను

# త్వరలోనే పూర్తి చేస్తాం

**- ఎంఈఓ టి.కుశలోవ దొర.**



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్.**
మండలంలో నాడు-నేడు పనులను త్వరలోనే పూర్తి చేస్తామని ఎంఈఓ టి కుశలోవ దొర అన్నారు. ఆయన విశ్వం వాయస్ విలేఖరితో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నాడు- నేడు పనుల కింద మండలంలో 16 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. గ్రౌండ్ లెవెల్ నుండి ఒక్కొక్క క్లాస్ రూమ్ నిర్మాణానికి 12 లక్షల రూపాయలు, అదనపు గదుల నిర్మాణానికి 11 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 16 పాఠశాలలకు గాను101 అదనపు గదుల నిర్మాణం జరుగుతుందన్నారు. రెండు విడతలలో సుమారు 34 కోట్లకు ప్రతిపాదనలు పంపించామని,14.02 కోట్లు మంజూరు కాగా 8.17 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. కనుపూరు, దోసకాయలపల్లి, గాదరాడ, బూరుగుపూడి, శ్రీరంగపట్నం తదితర పాఠశాలలో నాడు- నేడు పనులు పూర్తికాగా మధుˇపూడి, కోరుకొండ, గాడాల, కోటి కేశవరం, బొల్లెద్దుపాలెం, రాఘవాపురం, జగన్నాధపురం తదితరు గ్రామాల్లో పనులు జరుగుతు న్నాయన్నారు. వివిధ గ్రామాల్లో పాఠశాలల ప్రహరీ గోడకు సంబంధించి 2.90 కోట్లతో పనులు చేసామన్నారు. త్వరలోనే మిగిలిన గ్రామాల్లో క్లాసులు నిర్మాణం పూర్తిచేసి, విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తా మన్నారు. కొన్నిచోట్ల ఉపాధ్యాయ సిబ్బంది కొరత ఉందని, నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వం త్వరలోనే భర్తీ చేస్తుందన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఎన్నికలు

- ఆర్ట్ కళాశాలలో రిసీప్షన్ కేంద్రం పరిశీలన
- జిల్లా వ్యాప్తంగా 20 పోలింగు కేంద్రాలు ఏర్పాటు
- డిసెంబర్ 4 వ తేదీ పోలింగు మెటీరియల్ పంపిణీ
- సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా జిల్లా రెవిన్యూ అధికారి నియామకం
- డిసెంబర్ 5వ తేది ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకూ పోలింగ్



**- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని పోలింగు కేంద్రాలకు మెటీరియల్ తరలించేందుకు నగరంలో అర్ట్స్ కళాశాలలో రిసీప్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియజేశారు. మంగళవారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల,ఎస్ కె వి టి డిగ్రీ కళాశాలను డి ఆర్ వో, ఆర్ డి వో లతో కలిసి కలెక్టర్ పరిశీ లించడం జరిగింది. ఈ సంద ర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ,జిల్లా పరిధిలో మొత్తం 20 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చెయ్యగా ప్రతి మండలం ఒక్కొక్కటి చొప్పున, రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలో రెండు పోలింగు కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ మెట ీరియల్, ఎన్నికల సిబ్బంది స్థానిక



ఆర్ట్స్ కళాశాల నుంచి డిసెంబర్ 4 వ తేదీన బయలుదేరి వారికీ కేటాయించిన పొలింగ్ కేంద్రాలకు తరలించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రతి పోలింగ్ స్టేషన్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. కలెక్టరు వెంట డిఆర్వో టి. శ్రీరామ చంద్రమూర్తి, ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సి పల్ రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం



### అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న బత్తుల

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరం గ్రామంలో ఏర్పాటు చేసిన పడిపూజ మహోత్సవ కార్యక్రమం వేద మంత్రోశ్చారణ నడుమ ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పడి పూజలో పాల్గొన్న జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లని చూపు తప్పక ఉంటుందని, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారిని వేడుకున్నానని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగు దేశం బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వామి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నిబంధనలకు లోబడి ఉచిత ఇసుక పొందాలి : సీతానగరం తహసిల్దార్

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి ఇసుక ర్యాంపు నుండి గృహ నిర్మాణము కొరకు మరియు గృహ మరమ్మతుల కొరకు ఇసుక పొందగోరు వారు సదరు ఇంటి వివరములు మరియు ఇసుక రవాణా కొరకు ఉపయోగించే ట్రాక్టర్ మరియు డ్రైవర్ పూర్తి వివరములు పంచాయతీ కార్యదర్శులు వారికి తెలియపరచి పంచాయితీ కార్యదర్శి వారి వద్ద నుండి పొందిన అనుమతి పత్రమును సమర్పించి ఉచిత ఇసుకను పొందవచ్చును. ఇసుక రవాణా కొరకు వినియోగించే డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ మరియు ట్రాక్టర్ యొక్క డాక్యుమెంట్లు తప్పనిసరిగా తీసుకొని రావలెను. అనవసరంగా డంపింగ్ చేయుట (స్టాక్ చేయుట) లావాదేవీలు చేయుట లారీలకు లోడింగ్ చేయడంలో సహకరించిన మరియు అధికారులపై సిబ్బందిపై దృష్టిగా ప్రవర్తించిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోబడును. ఈ విధంగా ఇసుక తరలింపు కేవలం వంగలపూడి ఇసుక ర్యాంపు మాత్రమే అనుమతించబడినది. మరియు కేవలం పై నిబంధనలకు లోబడి మాత్రమే ఇసుక పొందగలరని సీతానగరం తహసిల్దార్ పత్రికా ముఖంగా తెలియజేశారు.





# మహిళ రక్షక్ టీంతో బైక్ ర్యాలీ

### - సుమారు 60మంది మహిళ రక్షక్ సిబ్బందితో పోలీసులు అవగాహన ర్యాలీ







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లా ఎడిషన్ ఎస్పి(లాఅండ్ ఆర్డర్)అల్లూరి వెంకట సుబ్బరాజు, డి.ఎస్.పి (సౌత్ జోన్) భవ్య కిషోర్ మరియు ఇన్స్పెక్టర్( మహిళా పి.ఎస్) కే.మంగాదేవి వారి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జరిపారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ఏ.వి అప్పారావు రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్, కోటిపల్లి బస్టాండ్, దేవి చౌక్ మీదుగా మహిళా పోలీస్ స్టేషన్ వరకు అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. మహిళలలో ధైర్యాన్ని నింపి, జిల్లాలో మహిళలకు జిల్లా పోలీసు వారు అండగా ఉంటారని భరోసానిస్తూ, మహిళలపై దాడులు అరికట్టేందు కే ఈ అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించినట్లుగా ఎస్పీ నరసింహ కిషోర్ తెలిపారు.

### సీతానగరం ఎం పి డి ఓ కార్యాలయంలో

# మహిళ న్యాయ విజ్ఞాన సదస్సు

### ముఖ్యఅతిథిగా కె ప్రకాష్ బాబు డి ఎల్ ఎస్ ఏ జిల్లా జడ్జ్




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం ఎం.పి.డి.వో.ఆఫీసు నందు సి.డి.పి.వో జె. ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో విధాన్సే సమాధాన్ మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కె.ప్రకాష్ బాబు హాజరై విభిన్న వృత్తులు గల మహిళలకు విధాన్సే సమాధాన్ ఆవశ్యకతను గురించి వివరంగా తెలియజేశారు. సీనియర్ లాయర్ పద్మావతి మాట్లాడుతూ మహిళలు పనిచేసే ప్రదేశాలలో సమస్యల గురించి, వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలియజేశారు. లాయర్ వి.సుజాత మాట్లాడుతూ చట్టాల గురించి, గృహింస గురించి వివరించారు. డి.సి.పి.ఓ రాజ్ కుమారి బాల్య వివాహాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఎం.పి.డి.వో ఎం.భారతి మాట్లాడుతూ మహిళలు పనిచేసే ప్రదేశాలలో సమస్యలు ఎదురైనప్పుడు చట్టాలు తెలుసుకుని ధైర్యంగా పోరాడి గౌరవ జీవితం గడపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె ప్రకాష్ బాబు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి, సీనియర్ అడ్వకేట్ వి. సుజాత, సిడిపిఓ జె. ఝాన్సీరాణి ఏ సి డి పి ఓ. పి. వరలక్ష్మి, బిసిపిఓ రాజకుమారి, ఎంపీడీవో ఎం. భారతి, స్థానిక ఎస్సై డి.రామ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఇందిరా భారతి, ఎం. వరలక్ష్మి, కె పెద్దిలక్ష్మి, అంగన్వాడి సిబ్బంది మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### డాక్టర్ మణికుమార్ ను ఎమర్జింగ్ సోషల్ వర్క్ లీడర్

# జాతీయ అవార్డుకు ఎంపిక



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం మండలం, కోండగుంటూరు గ్రామానికి చెందిన మణి అన్న బ్లడ్ ఆర్మీ సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, గ్లోబల్ మానవ హక్కుల సంఘం సమాచార హక్కు చట్టం-2005 రాష్ట్ర అధ్యక్షుడు డా.పెంటగట్ల మణికుమార్ చేస్తున్న రక్తదాన సేవాకార్య క్రమాలు, నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులుకు దుప్పట్లు చీరలు పంపిణీ,అనాధ ఆశ్రమం లో అన్నదాన కార్యక్రమలు నిర్వహి ంచుట, పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ, భారతీయ చట్టాలుపై అవగాహన కార్యక్రమాలు, నిరుపేద కుటుంబాలకు హాస్పిటల్ చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం చేయుట, ప్రజాస మస్యలపై పోరాటలు చేయుట పలు ప్రజా సమస్యలు పరిష్కారించుట, రాజమండ్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలను బాలికల కళాశాలగా మారిస్తే కోఎడ్యుకేషన్ కోన సాగేలాగా లెటర్ పెట్టి విజయం సాధించడం, అనేక సేవా కార్యక్రమాలు గాను ఇప్పటి వరుకు 436 అవార్డులు 2 డాక్టరేట్లు అందుకోవడం జరిగింది.ఇప్పుడు 437వ అవార్డును కర్ణాటక రాష్ట్రానికి చెందిన సోమల రాజు ఫౌండేషన్ వారు డా.పెంటగట్ల మణికుమార్ ని నవంబర్ 14న అన్నమయ్య జిల్లా మదనపల్లి రోడ్డులో ఉన్న పీసీర్ హాల్ లో జరిగే నేషనల్ అవార్డ్స్ ఫంక్షన్ కు ఆహ్వానం పలికి ఎమర్జింగ్ సోషల్ వర్క్ లీడర్ జాతీయ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. కోండగుంటూరు గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు డా.పెంటగట్ల మణికుమార్ కు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

### నేడు వైభవంగా హంస వాహనంపై

# నరసన్న తెప్పోత్సవం



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి తెప్పోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అన్నవరం దేవస్థానం అధికారులు, ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త ఎస్పి రంగరాజ బట్టర్ తెలిపారు. మంగళవారం అన్నవరం దేవస్థానం అధికారులు,కోరుకొండ ఎస్సై శ్యాం సుందర్ మాట్లాడుతూ కార్తీకమాసం క్షీరాబ్ది ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి తెప్పోత్సవం వైభవంగా నిర్వహిస్తామని, స్వామి వారు మూడుమార్లు హంస వాహనంపై పాప నాసినిలో విహరిస్తారన్నారు. హంస వాహనంపై అర్చక స్వాములు, ప్రముఖులు15మందికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. భక్తులు పాపనాసిని మెట్లపై కూర్చొని హంస వాహనంపై స్వామివారి విహార వీక్షణ భక్తిశ్రద్ధలతో తిలకించవచ్చు అన్నారు. భక్తులు అవగతం చేసుకొని సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ శ్యాంసుందర్, అన్నవరం దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

### రాయుడు పాకలు గ్రామంలో

# అయ్యప్పస్వాములకు అల్పాహారం, భిక్ష

### నవంబరు 23వరకు 41రోజులపాటు అన్నదాన కార్యక్రమం
### ఎంతమంది స్వాములు వచ్చినా అన్నదానం చేస్తాం
### ఎన్.వి.బి.వెంచర్స్ అధినేత వెంకన్నబాబు






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి రూరల్ మండలం రాయుడు పాకలు గ్రామంలో ఎన్.వి.బి.వెంచర్స్ అధినేత నల్లమిల్లి వెంకన్న బాబు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అల్పాహారం, బిక్ష అందిస్తున్నారు. 41రోజులపాటు సాగే ఈ అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం బిక్ష, సాయంత్రం వడి ఏర్పాటుచేశారు.వెంకన్న బాబు కూడా అయ్యప్ప మాల వేసుకుని నిష్టగా పూజలు చేస్తున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాదే కాకుండా గడిచిన నాలుగేళ్లుగా ప్రతియేటా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్నామని తెలిపారు. మొదట్లో తమ గ్రామం, పరిసర ప్రాంతాల భక్తులకోసం ఏర్పాటుచేశామని , ఈ ఏడాది ఇంకా ఎక్కువ ప్రాంతాల నుంచి వసతున్నారని ఆయన తెలపారు.దివాన్ చెర్వు, పాలచర్ల, శ్రీరామపురం,నిడిగట్ల, కోలమూరు, రాజమండ్రి నుంచి కూడా అయ్యప్ప భక్తుల, శివస్వాములు రావడం ఆనందంగా ఉందని వెంకన్నబాబు స్వామి చెప్పారు. నవంబరు 23వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో ఎంతమంది స్వాములు వచ్చినా అన్నదానం చేస్తామని తెలిపారు. ఉదయం 500మంది వరకు, మధ్యాహ్నం 1200మంది వరకు స్వాములు వస్తున్నారని ఆయన తెలిపారు. ఏ దీక్ష తీసుకున్న స్వాములు వచ్చినా సరే,కాదనకుండా అన్నదానం చేస్తా మన్నారు. అయ్యప్ప స్వామి అనుగ్రహంతో మున్ముందు కూడా భారీగానే చేస్తామని ఆయన ప్రకటించారు.

### జనవాణిలో వచ్చిన ప్రతి సమస్యను

# పరిష్కరిస్తాం : బత్తుల



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** రాజానగరం నియోజక వర్గంలో జనవాణి ద్వారా వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సతీమణి, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం కోరుకొండ మండలంలోని కాపవరం గ్రామంలో సర్పంచ్ జాజుల రాము ఆధ్వర్యంలో జనవాణి ద్వారా వచ్చిన వినతులను బత్తుల వెంకటలక్ష్మి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు ప్రజల సమస్య పరిష్కారానికి అన్ని గ్రామాల్లో "జనవాణి" నిర్వహిస్తూ ప్రజల సమస్యలను వినతుల రూపంలో స్వీకరించి, వాటిని తత్వరమే పరిష్కరించడానికి అధికారులతో కలిసి కృషి చేస్తున్నామన్నారు. వృద్ధాప్య పెన్షన్లు, రేషన్ కార్డు, ఆధార్ సమస్యలు, డ్రైనేజీ, ఇళ్ల స్థలాలు వంటి సమస్యలు ఎక్కువగా వచ్చాయన్నారు. వీటిని సంబంధిత అధికారుల దృష్టిలో పెట్టి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాజుల రాము, ఎన్డీఏ నాయకులు తెలగంశెట్టి శ్రీనివాస్, అడ్డాల శ్రీను, బదిరెడ్డి దొర, వల్లేపల్లి దుర్గారావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల నియంత్రణ కోసం బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు చేయించాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ కి డా అనసూరి పద్మలత వినతి
### రానున్న పుష్కరాల యాత్రికులను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గత 10...15 సంవత్సరాల మండి నగరంలోనే కాక రెండు తెలుగు రాష్ట్రాలలోనూ వీధి కుక్కల బెడద చాలా ఎక్కువగా ఉందని జాతీయ బిసి సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు డా అనసూరి పద్మలత పేర్కొన్నారు.మరీ ముఖ్యంగా చిన్నపిల్లలు వీటి బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. వీధి కుక్కల నియంత్రణకు, తాత్కాలిక నిర్మూలనకు వ్యాక్సిన్, ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ పరిష్కారమని ఆమె సూచించారు. ఈమేరకు నగరపాలక సంస్థ కమిషనర్ కి వినతి పత్రం అందజేసారు. 12 ఏళ్ళకు ఒకసారి జరిగే పుష్కరాల కు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆమె పేర్కొంటూ 2027 సం. లో జరిగి పుష్కరాలకు నగరానికి దేశవిదేశాల నుండి లక్షలాది మంది యాత్రికులు తరలివస్తారని గుర్తుచేశారు. దీని కోసం రాజమహేంద్రవరం ని ఇప్పటి నుంచే ముస్తాబు చేస్తామని మంత్రులు, శాసన సభ్యులు చెబుతున్నారని, అయితే గతంలో ఒక ఎన్జీవో సంస్థవీధి కుక్కలకి ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు చెయ్యడానికి ముందుకు వచ్చి, కొద్ది రోజులు చేసారని ఆమె పేర్కొన్నారు. కుక్క కాటువల్ల ప్రాణాంతక రాబీస్ వ్యాధి మాత్రమే కాకుండా, వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్న వారిలో కుక్కకాటు వద్ద నస్టిక్ అయ్యే ప్రమాదం ఉందని, ఎందుకంటే, అనేకచోట్ల వీధి కుక్కలు చిన్న పిల్లల్ని చంపివేసిన భయానక దృశ్యాలు కూడా మనం చూస్తూనే ఉన్నామని డా పద్మలత పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వీధి కుక్కల బెడద. తగ్గించడానికి, వీటిని నియంత్రించడానికి కుక్కలకు వ్యాక్సిన్ తో పాటు బర్త్ కంట్రోల్ ఆపరేషన్స్ సరైన మార్గమని ఆమె స్పష్టంచేస్తూ, ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# సబ్‌సెంటర్లను సందర్శించిన ఆరోగ్య బృందం

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా అందిస్తున్న వైద్యసేవల తీరును వైద్య శాఖ రాష్ట్ర అదనపు సంచాలకులు (ఎంసిహెచ్) డాక్టర్ కెవిఎన్ఎస్ అనిల్ కుమార్ పరిశీలించారు. ఈ మేరకు ఆయన తన వైద్య బృందంతో మండలంలోని మరిపివలస, కాసాపేట హెల్త్, వెల్నెస్ కేంద్రాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో మందులు, డయాగ్నొస్టిక్స్ లభ్యత, వైద్య పరికరాల పనితీరు, నాణ్యత, పలు ఆరోగ్య కార్యక్రమాల రికార్డులు, ప్రగతి నివేదికలు నిశితంగా పరిశీలించారు. డయాగ్నొస్టిక్ పరీక్షలు చేయి పద్ధతులపై ఆరా తీసి అక్కడ స్వయంగా చేయించి గమనించారు. గ్రామీణుల ఆరోగ్యాన్ని మెరుగు పరిచే లక్ష్యంతో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు, స్టేట్ వైద్య బందం డాక్టర్ జి.ప్రహర్ష, డాక్టర్ నాగేంద్ర, ఆర్.వెంకటేష్, వైద్యాధికారి డాక్టర్ ఉషారాణి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.





## అమరన్ ఓటీటీ వచ్చేది అప్పుడే..

ఈసారి దీపావళికి థియేటర్లలో విడుదలైన ప్రతి సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద ఎంతో సందడి చేసింది. లక్కీ భాస్కర్, క చిత్రాలతో పాటు తమిళ్ డబ్బింగ్ చిత్రం అమరన్ కూడా మంచి వసూలు రాబట్టింది. శివ కార్తికేయన్, సాయి పల్లవి కాంబినేషన్లో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను కట్టిపడేసింది. సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకున్న ఈ మూవీ రికార్డులను బద్దలు కొడుతూ సరికొత్త రికార్డులను నెలకొల్పుతో ముందుకు సాగుతోంది. అన్ని సినిమాల లాగా ఇది కూడా విడుదలైన 30 నుంచి 45 రోజుల మధ్యలో ఓటీటీలోకి రావాల్సి ఉంది. ఈ చిత్రం డిసెంబర్ చివరి వారంలో స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ చిత్రం 250 కోట్ల కలెక్షన్ రికార్డును కొల్లగొట్టింది. దీంతో తమిళ్ సినీ ఇండస్ట్రీలో రజనీకాంత్, కమల్ హాసన్, విజయ్ తర్వాత 200 కోట్ల కలెక్షన్స్ రికార్డ్ దాటిన హీరోగా శివ కార్తికేయన్ గుర్తింపు తెచ్చుకున్నాడు. క్రిస్మస్ లేక న్యూ ఇయర్ కానుకగా ఈ చిత్రం ఆన్లైన్లో స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉందని టాక్.

## పంచెకట్టులో మంచు మనోజ్ మాస్ అవతార్ !

రాకింగ్ స్టార్ మంచు మనోజ్ కెరీర్ ప్రారంభం నుంచీ విభిన్నమైన స్క్రిప్ట్స్ సెలెక్ట్ చేసుకుంటూ, ఏదైనా కొత్త ప్రయోగాలు చేయడానికి ప్రయత్నిస్తూ వస్తున్నారు. తన సినిమాల పట్ల ఎంతో కమిట్మెంట్, డెడికేషన్ కలిగి ఉండే యువ హీరో.. ఇండస్ట్రీలో తనకంటూ ఓ యునిక్ మార్క్ క్రియేట్ చేసుకున్నారు. నటుడిగానే కాకుండా, హోస్టుగానూ ఆడియన్స్ ను ఆకట్టుకున్నారు. అయితే




2017లో వచ్చిన 'ఒక్కడు మిగిలాడు' తర్వాత మళ్ళీ హీరోగా బిగ్ స్క్రీన్ మీద కనిపించలేదు. దాదాపు ఏడేళ్ల గ్యాప్ అనంతరం వరుస సినిమాలతో అలరించడానికి రెడీ అవుతున్నారు. ఇందులో భాగంగా ముందుగా "భైరవం" అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. మనోజ్ మంచు, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్ హీరోలుగా నటిస్తున్న చిత్రం "భైరవం". విలక్షణ దర్శకుడు విజయ్ కనకమేడల డైరెక్షన్ లో తెరకెక్కుతోన్న ఈ సినిమాని ఇటీవలే అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ల ఫస్ట్ లుక్ పోస్టర్లను రిలీజ్ చేయగా.. వాటికి ఆడియన్స్ నుంచి మంచి స్పందన లభించింది.

సినీ వాయిస్ CINEMA

## చూపు తిప్పనివ్వని అందాల పాయల్



తెలుగు ప్రేక్షకులకు 'ఆర్ఎక్స్ 100' సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ పాయల్ రాజ్ పూత్ ఆ తర్వాత టాలీవుడ్లో బిజీ హీరోయిన్గా మారింది. తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాల్లో నటించింది. కేవలం హీరోయిన్ గానే కాకుండా తనకు వచ్చిన ప్రతి ఆఫర్ను సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నాలు చేసింది. అంతేకాకుండా ఐటెం సాంగ్స్లోనూ నటించడం ద్వారా ఈ అమ్మడు తన పాపులారిటీని పెంచుకునే ప్రయత్నం చేసింది. సినిమాల్లో ఈ అమ్మడు బిజీ బిజీగా నటించడం మాత్రమే కాకుండా పలు సినిమాలతో మంచి నటిగా పేరు సొంతం చేసుకుంది, అలాగే కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. పాయల్ రాజ్పూత్ చివరగా గత ఏడాది మంగళవారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ను సొంతం చేసుకుంది. ఆ సినిమాలో పాయల్ నటన అవార్డ్ విన్నింగ్ లెవల్లో ఉందని విమర్శకులు సైతం ప్రశంసలు కురిపించారు. ఆ తర్వాత రక్షణ అనే సినిమాతో వచ్చినప్పటికీ పెద్దగా మెప్పించలేదు. ఈ ఏడాది ఒకే సినిమాకు పరిమితం అయిన పాయల్ వచ్చే ఏడాది తన నుంచి మూడు నాలుగు సినిమాలు వస్తాయని ఇటీవల ఒక చిట్చాట్ లో చెప్పుకొచ్చింది. త్వరలోనే సినిమాకు సంబంధించిన షూటింగ్స్ను ముగించాలని భావిస్తున్నట్లుగా పేర్కొంది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా పాయల్ రాజ్పూత్ సోషల్ మీడియాలో రెగ్యులర్గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం జరుగుతోంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా నెట్టింట అందరి దృష్టిని ఈ అమ్మడు ఆకర్షించింది. క్లీ వేజ్ షో తో పాటు టాప్ యాంగిల్ ఫోటోను షేర్ చేసిన పాయల్ రాజ్పూత్ కన్నుల విందు చేసింది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. నెట్టింట గతంలో పాయల్ ఎన్నో స్కిన్ షో ఫోటోలు షేర్ చేసింది. అయితే ఈ ఫోటో చాలా స్పెషల్గా అందంగా ఉందని ఆమె ఫ్యాన్స్తో పాటు పలువురు కామెంట్స్ చేస్తూ లైక్ షేర్ చేస్తూ ఉన్నారు.

క్రీడా వాయిస్

## రఫ్ఫాడించిన అర్జున్.. !

ప్రోకబడ్డి ప్రీమియర్ లీగ్(పీకేఎల్) 11వ సీజన్లో బెంగళూరు బుల్స్కు మరో పరాజయం ఎదురైంది. మంగళవారం జరిగిన మ్యాచ్లో జైపూర్ పింక్ పాంథర్స్ 39-32 తేడాతో బెంగళూరు బుల్స్ను ఓడించింది. జైపూర్ పింక్ పాంథర్స్ కెప్టెన్ అర్జున్ దేశ్వాల్ 19 పాయింట్లతో సత్తా చాటడంతో గెలవాల్సిన మ్యాచ్లో బెంగళూరు బుల్స్ ఓటమిపాలైంది. మ్యాచ్ ఆరంభం నుంచి అద్భుతంగా ఆడిన బెంగళూరు బుల్స్.. ఫస్టాఫ్లో పూర్తి ఆధిపత్యం చెలాయించింది. రైడింగ్, ట్యాక్లింగ్లో సత్తా చాటి జైపూర్ పింక్ పాంథర్స్ను ఆలౌట్ కూడా చేసింది. దాంతో ఫస్టాఫ్ ముగిసే సమయానికి బెంగళూరు 19-17 పాయింట్స్తో ఆధిక్యంలో నిలిచింది.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**బాపట్ల, విశ్వం వాయిస్ న్యూస్:** బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం పెసలలంక గ్రామం లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని పెసర్లంక పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగ పరుచుకోండి. బుధవారం అనగా నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు మెగా కంటి వైద్య శిబిరమును నిర్వహిస్తున్నామని యన్నం పార్వతీశ్వర రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యన్న సురేష్ తెలిపారు. ఈ శిబిరంలో వయసుతో నిమిత్తం లేకుండా పరీక్షలు చేయబడునని శుక్లాం ముదిరిన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయబడునని 65 సంవత్సరములు పైబడిన వారికి అవసరమైన కళ్ళజోళ్ళు ఉచితంగా ఇవ్వబడునని ఈ సదవకాశాన్ని పెసర్లంక పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.




## ప్రజాదర్బార్ రద్దు

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ నందు చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో ప్రతి బుదవారం నిర్వహించే ప్రజా దర్బార్ రద్దు చేసినట్లు ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రద్దు చేసినట్లు చెప్పారు ప్రజలు దీన్ని గమనించాలని తెలియజేశారు.



### టీమిండియాకు గుడ్ న్యూస్..

# లాలాజీ వచ్చేస్తున్నాడు!



ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు టీమిండియాకు గుడ్ న్యూస్. స్టార్ పేసర్ మహమ్మద్ షమీ మైదానంలోకి రీఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అయ్యాడు. చీలమండ గాయంతో దాదాపు ఏడాదిగా జట్టుకు దూరంగా ఉన్న మహమ్మద్ షమీ.. బెంగాల్ తరఫున రంజీ ట్రోఫీ ఆడేందుకు సిద్ధమయ్యాడు. మధ్యప్రదేశ్తో బుధవారం జరిగే ఐదో రౌండ్ రంజీ మ్యాచ్లో బెంగాల్ తరఫున షమీ బరిలోకి దిగనున్నాడు. ఈ విషయాన్ని బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ తెలిపింది. వాస్తవానికి కర్ణాటకతో జరిగిన నాలుగో రౌండ్ రంజీ మ్యాచ్లోనే షమీ బరిలోకి దిగాల్సింది. కానీ పూర్తి ఫిట్నెస్ సాధించకపోవడంతో సాధ్యం కాలేదు. ప్రస్తుతం గాయం నుంచి పూర్తిగా కోలుకొని మ్యాచ్ ఫిట్నెస్ సాధించిన షమీ.. బెంగాల్ తరఫున ఆడేందుకు బీసీసీఐ మెడికల్ టీమ్ నుంచి గ్రీన్ సిగ్నల్ పొందాడు. రంజీ ట్రోఫీలో అతను రిథమ్ అందుకొని మునపటిలా సత్తా చాటితే ఆస్ట్రేలియా ఫ్లైట్ ఎక్కుతాడు. సిరీస్ మధ్యలోనైనా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడుతాడు. గతేడాది నవంబర్లో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో చివరిసారిగా టీమిండియా తరఫున బరిలోకి దిగిన మహమ్మద్ షమీ.. చీల మండ గాయంతో జట్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. దాంతో గతేడాదిగా ఒక్క మ్యాచ్ ఆడలేదు. ఇటీవలే గాయం నుంచి పూర్తిగా కోలుకొని ప్రాక్టీస్ ప్రారంభించిన మహమ్మద్ షమీ.. న్యూజిలాండ్తో మూడు టెస్ట్ల సిరీస్ లేదా సౌతాఫ్రికాతో టీ20 సిరీస్తో రీఎంట్రీ ఇస్తాడని అంతా భావించారు. కానీ ఈ రెండు సిరీస్లకు అతన్ని సెలెక్టర్లు ఎంపిక చేయలేదు. ఇటీవలే బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో మహమ్మద్ షమీ రిహాబిలిటేషన్ పూర్తి చేసుకొని ఫిట్నెస్ టెస్ట్ కూడా పాసయ్యాడు. అంతర్జాతీయ క్రికెట్లోకి వచ్చే ముందు దేశవాళీ క్రికెట్ ఆడుతానని ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. రంజీ ట్రోఫీలో రెండు మ్యాచ్లు ఆడి సత్తా చాటి.. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడుతానని చెప్పాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకున్నానని కూడా స్పష్టం చేశాడు. అయితే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ఎంపిక చేసిన జట్టులోనూ షమీకి చోటు దక్కలేదు. అతని విషయంలో బీసీసీఐ ఆచితూచి అడుగులు వేస్తోంది. తొందరపాటు పడకుండా గాయం పూర్తిగా తగ్గి మ్యాచ్ ఫిట్నెస్ సాధిస్తే జట్టులోకి తీసుకోవాలనుకుంటోంది. నవంబర్ 22 నుంచి భారత్-ఆస్ట్రేలియా ఐదు టెస్ట్ల బోర్డర గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. రంజీల్లో షమీ చెలరేగితే.. ఆస్ట్రేలియాతో చివరి మూడు టెస్ట్లు అయినా ఆడే అవకాశం ఉంది.

## శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్గా కేత శ్రీనివాస్

**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన కేతా శ్రీనివాస్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. శ్రీనివాస్ కి స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు శుభాకాంక్షలు తెలియజేశారు. కేతా శ్రీనివాస్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి సీనియర్ కార్యకర్తగా, వివిధ పదవుల్లో పార్టీకి సేవలందించారని, ఎమ్మెల్యే బండారు కు ఎల్లవేళలా అందుబాటులో వెన్నంటే ఉంటూ పార్టీ కష్టకాలంలో ప్రత్యర్థుల కేసులకు వేధింపులకు భయపడకుండా ముందుకు



సాగారని, కార్యకర్తల కష్టాన్ని గుర్తించి పార్టీ అధిష్టానం శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గా శ్రీనివాస్కు పదవి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని నియోజకవర్గ శెట్టిబలిజ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు సంతోషం వ్యక్తపరిచారు. శ్రీనివాస్కు టిడిపి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేత శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే నా కుటుంబమని, తనను నమ్మి శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పార్టీ అధిష్టానానికి ఉమ్మడి కూటమి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No 3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com